RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 07 జూలై 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:33

## కేసీఆర్ అసెంబ్లీకి రావాలి- కాళేశ్వరంపై వివరణ ఇవ్వాలి

**కేసీఆర్ తేదీ చెబితే ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించేందుకు సిద్ధం**

**కాళేశ్వరం అవినీతి, ఇందిరమ్మ ఇళ్లపై ప్రజల ముందే చర్చిద్దాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**సిద్ధిపేట ప్రజాబలం ప్రతినిధి**/ హైదరాబాద్: దేశంలోనే "ఎనిమిదో వింత"గా కాళేశ్వరం ప్రాజెక్టును ప్రచారం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చి కాళేశ్వరం ఎందుకు కుంగిపోయిందో, వేల కోట్ల ప్రజాధనం ఎలా వృథా అయిందో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ తేదీ, సమయం సూచిస్తే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

సోమవారం సిద్ధిపేట జిల్లా ములుగు మండలంలో సహచర మంత్రి వివేక్ వెంకటస్వామి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు.

మిగతా 2లో

## జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

**మంత్రి వివేక్ వెంకటస్వామి**

వార్తా 6 లో



# టూరిజం హబ్ గా

## వికారాబాద్ ను అభివృద్ధి చేయాలి





ఎంసీ ఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్ లో పర్యాటక శాఖ పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష.

హాజరైన సీఎం సలహాదారు రామకృష్ణా రావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్,సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి,సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ ,టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్,టూరిజం కార్పొరేషన్ ఎండీ గౌతమి

తారామతి బారామతి ని టూరిజం ప్లేస్ గా మరింత గా అభివృద్ధి చేయాలి..

దుర్గం చెరువు ను పూర్తి స్థాయి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి..

మంజీరా,దిల్ కుషా గెస్ట్ హౌస్ లను ఆధునీకరించాలి..

టూరిజం హబ్ డెవలప్మెంట్ పథకం కింద వికారాబాద్ ను అభివృద్ధి చేయాలి..

వికారాబాద్ లో వీరభద్రస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలి.. యాదాద్రి తరహా లో టెంపుల్ కి కమిటీ ఏర్పాటు చేయాలి ..

క్యూర్ పరిధి లో ఉన్న అటవీ శాఖ భూములను పర్యాటక శాఖ తో కలిసి ఎకో టూరిజం గా అభివృద్ధి చేయాలి..

గుర్రంగూడ ఎకో పార్క్ తరహా లో నగరం లో ఎకో పార్క్ లు తీర్చి దిద్దాలి..

ఫ్యూచర్ సిటీ లో ఉన్న అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో తీర్చి దిద్దాలి..

అర్బన్ ఫారెస్ట్ తరహా లో ఏర్పాట్లు చేయాలి..

అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్ట్ ల కోసం స్పెషల్ ఆఫీసర్ ను ఏర్పాటు చేసుకొని పనులను ముమ్మరం చేయాలి..

పురానాపూల్ హెరిటేజ్ బ్రిడ్జి లను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి..

బ్రిడ్జిలపైన పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేయాలి..

అవకాశం ఉంటే ట్రాఫిక్ మళ్లించి పర్యాటకులకు అవకాశం కల్పించాలి..

డిసెంబరు లో నిర్వహించే గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ పైన కసరత్తు ప్రారంభించాలి..

సమ్మిట్ కోసం డిపార్ట్మెంట్ ల మధ్య సమన్వయం కోసం కమిటీ లు ఏర్పాటు చేయాలి..

## జూన్ 2028 నాటికి ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేస్తాం


**కార్మికుల భద్రతకు ఎలాంటి రాజీ లేదు**

**ప్రాజెక్టు పూర్తితో 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు -- 618 ఫ్లోరైడ్ బాధిత గ్రామాలకు తాగునీటి భరోసా**

**టన్నెల్, రిజర్వాయర్లు, కాలువల పనులు సమాంతరంగా పూర్తి చేస్తాం**

**మూడింతలు పెంచిన సిబ్బంది... ఆధునిక యంత్రాలతో పనులు వేగవంతం**

**-- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హైదరాబాద్, జూలై 6:దక్షిణ తెలంగాణ రైతుల దశాబ్దాల కల అయిన ఆలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఏఎంఆర్-ఎస్-ఎల్‌బీసీ) ప్రాజెక్టును జూన్--2028 నాటికి తప్పకుండా పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో టన్నెల్ పనుల్లో పాల్గొంటున్న కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఆయన తేల్చిచెప్పారు.సోమవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి, ఈ ప్రాజెక్టు కేవలం ఇంజినీరింగ్ నిర్మాణం మాత్రమే కాదని, దక్షిణ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షకు రూపం ఇవ్వడమేనని పేర్కొన్నారు.ప్రభుత్వం అవసరమైన నిధులు, భూసేకరణ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా అనుమతులను వేగంగా పూర్తి చేసి పనులు నిరంతరాయంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టన్నెల్‌తో పాటు డిండి ప్రాజెక్టు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, కాలువల నిర్మాణాన్ని ఒకే సమగ్ర ప్రాజెక్టుగా భావించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో టన్నెల్ పనులు పునఃప్రారంభించిన తర్వాత ఇప్పటికే అర కిలోమీటర్‌కు పైగా పురోగతి నమోదైందని తెలిపారు. దేవరకొండ వైపు నుంచి పనులు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని, శ్రీశైలం వైపు కూడా అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పనులు సాగుతున్నాయని చెప్పారు.టన్నెల్ పనులను మరింత వేగవంతం చేసేందుకు మూడు అత్యాధునిక ఆర్మ్ బూమర్ యంత్రాలు ముంబై పోర్టుకు చేరాయని, ఈ నెలాఖరులో పనుల ప్రదేశానికి చేరుకుని నిర్మాణ వేగాన్ని మరింత పెంచనున్నాయని వెల్లడించారు.

మిగతా 3 లో



ప్రజాబలం

07 జూలై 2026 మంగళవారం

# ముప్పేట దాడిలో పాకిస్తాన్

పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో దశాబ్దాలుగా కొనసాగుతున్న స్వాతంత్ర్య ఉద్యమం ఇప్పుడు కొత్త రూపం తీసుకుంది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) పాకిస్తాన్ భద్రతా దళాలను మాత్రమే కాకుండా, చైనా ప్రయోజనాలను కూడా నేరుగా లక్ష్యంగా చేసుకుంటోంది. ఇటీవలి దాడులు ఈ మార్పును స్పష్టంగా చూపిస్తున్నాయి. చైనా?పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ) ప్రాజెక్టుల భద్రతపై ఇది తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది.గ్వాదర్ పోర్టు సమీపంలోని జివానీ ప్రాంతంలో జరిగిన ఇటీవలి ఘటనలో బీఎల్‌ఏ పాకిస్తాన్ సైన్యానికి చెందిన రాడార్ స్టేషన్, ఎయిర్ స్టేషన్ ఔట్‌పోస్టుపై దాడి చేసింది. ఈ ప్రాంతానికి సమీపంలో చైనాకు సంబంధించిన స్థావరం ఉండటం వల్ల ఈ దాడి చైనాపై కూడా ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. గ్వాదర్ పోర్టుకు సుమారు 60 కిలోమీటర్ల దూరంలో జరిగిన ఈ దాడి, హోర్ముజ్ జలసంధికి సమీపంలో ఉండటం వల్ల వ్యూహాత్మక ప్రాధాన్యతను సంతరించుకుంది. బీఎల్‌ఏ మందుగుండు వాహనంతో ఆత్మాహుతి దాడి చేసినట్లు సమాచారం. దీంతో పాకిస్తాన్ భద్రతా దళాల్లో భారీ ప్రాణనష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇంతకు ముందు బీఎల్‌ఏ నాలుగైదు ప్రధాన వంతెనలను పేల్చివేసి, ఇప్పుడు తీర భద్రతా దళాలపై కూడా దాడులు చేస్తోంది. బీఎల్‌ఏ తన స్వంత నేవీ ఫోర్స్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు ప్రకటనలు వచ్చాయి. గతంలో కోస్ట్ గార్డ్ సిబ్బందిపై దాడులు జరిపి, ముగ్గురిని చంపినట్లు బీఎల్‌ఏ పేర్కొంది.చైనా ఇప్పటికే పాకిస్తాన్ భద్రతా ఏర్పాట్లపై నమ్మకం కోల్పోయి, తన స్వంత రక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుంది. అయినప్పటికీ, ఇలాంటి ఘటనలు చైనా పెట్టుబడుల భద్రతను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. చైనా?పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో కీలక భాగం. గ్వాదర్ పోర్టు ద్వారా చైనాకు అరేబియన్ సముద్రంలో ప్రత్యక్ష ప్రవేశం లభిస్తుంది. ఈ ప్రాంతంలో దాడులు పెరగడం వల్ల ప్రాజెక్టుల అమలు ఆలస్యం కావడం, ఖర్చులు పెరగడం, పెట్టుబడిదారుల నమ్మకం తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. బీఎల్‌ఏ దాడులు ఇప్పుడు చైనా నియంత్రణలో ఉన్నట్లు భావించే ప్రాంతాల్లోకి విస్తరించాయి. ఇది చైనా ప్రణాళికలను భంగపరచడమే కాకుండా, పాకిస్తాన్‌తో చైనా సంబంధాలను కూడా పరీక్షిస్తోంది. చైనా ఇప్పటికే ఉలిక్కిపడి, భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేసుకుంటోంది.బీఎల్‌ఏ దాడులు ఇప్పుడు మరింత సంఘటితంగా, వ్యూహాత్మకంగా మారాయి. గ్వాదర్ పోర్టును తదుపరి టార్గెట్‌గా ఎంచుకోవచ్చని చర్చలు జరుగుతున్నాయి. బీఎల్‌ఏ తన దాడుల వీడియోలు, సాక్ష్యాలతో సహా విడుదల చేస్తోంది. దీని వల్ల ప్రచారం విస్తృతంగా వ్యాపిస్తోంది. అయితే పాకిస్తాన్ అధికారులు ఈ ఘటనల గురించి బహిరంగంగా మాట్లాడడం లేదు. పత్రికల్లో కూడా విస్తృతంగా కవరేజ్ రావడం లేదు. ఇది ప్రభుత్వం దాడుల పరిమాణాన్ని తక్కువ చేయడానికి లేదా చైనా పెట్టుబడులపై నమ్మకం కల్పించడానికి చేస్తున్న ప్రయత్నంగా కనిపిస్తోంది. అయినప్పటికీ, బీఎల్‌ఏ ప్రచారం వల్ల వాస్తవాలు సామాజిక మాధ్యమాల్లో వ్యాపిస్తున్నాయి.ఈ దాడుల నేపథ్యంలో అమెరికా బలూచ్ ఉద్యమానికి మద్దతు ఇస్తోందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇది చైనా ప్రభావాన్ని అడ్డుకోవడానికి భాగంగా ఉండవచ్చని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇవి ఇప్పటికి అనుమానాలే. చైనా బలూచిస్తాన్ నుంచి వెళ్లిపోవాలనే ఉద్దేశంతో బీఎల్‌ఏ ఈ దాడులు చేస్తోందని కూడా భావన ఉంది. గ్వాదర్ పోర్టు, సమీప ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు కొనసాగితే, చైనా తన ప్రాజెక్టులను పునఃసమీక్షించవచ్చు లేదా భద్రతా ఖర్చులను బాగా పెంచవచ్చు.బలూచిస్తాన్ సమస్య ఇప్పుడు స్థానిక స్థాయిని దాటి ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలను కలిగిస్తోంది. చైనా, పాకిస్తాన్ మధ్య సంబంధాలు బలంగా ఉన్నప్పటికీ, భద్రతా సవాళ్లు రెండు దేశాలను కూడా ఒత్తిడిలోకి తెస్తున్నాయి.జైష్ ఎ మహ్మద్‌కు కేటాయించిన భూమి సుమారు 5 ఎకరాలు. ఒక ఎకరం సుమారు 4,800 గజాలకు సమానం కాబట్టి మొత్తం స్థలం 24,000 గజాలు అవుతుంది. సాధారణంగా ఒక వ్యక్తిని సమాధి చేయడానికి 6 గజాలు సరిపోతాయని పరిగణిస్తే, ఈ భూమిలో సుమారు 4 వేల మంది వరకు సమాధి చేయవచ్చు. ఇంత పెద్ద ప్రాంతాన్ని కేటాయించడం సాధారణం కాదు. ఇది భవిష్యత్తులో ఎక్కువ సంఖ్యలో మరణాలను ఊహించి లేదా ఇప్పటికే జరిగిన పెద్ద నష్టాలను సూచిస్తోంది.ఈ సమాధి స్థలాలు ఆపరేషన్ సిందూర్ అనే సైనిక చర్యతో నేరుగా ముడిపడి ఉన్నాయి. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం లష్కర్ ఎ తోయిబా, హిజ్బుల్ ముజాహిద్దీన్, జైష్ ఎ మహ్మద్‌తోపాటు మరో రెండు ఉగ్రవాద సంస్థలకు చెందిన మొత్తం 11 స్థావరాలపై దాడి చేసింది. బ్రహ్మోస్ క్షిపణులు ఉపయోగించి ఈ దాడులు నిర్వహించారు. నివేదికల ప్రకారం వందల మంది ఉగ్రవాదులు ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఉమర్ అనే ఒక్క వ్యక్తి మాత్రమే బతికి ఉన్నట్లు సమాచారం.ఈ వైరల్ ఫొటోలు, స్థల కేటాయింపులను పరిశీలిస్తే ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాద సంస్థలపై ఎంత బలమైన దెబ్బ తగిలించిందో అర్థమవుతుంది. ఒక్క జైష్ ఎ మహ్మద్‌కే 5 ఎకరాలు కేటాయించడం, మిగతా సంస్థలకు ప్రత్యేక స్థలాలు ఇవ్వడం. ఇవి అన్నీ ఒకేసారి జరిగిన పెద్ద మరణాలను సూచిస్తున్నాయి. 4 వేల మంది వరకు సమాధి చేయగల స్థలం కేటాయించడం అంటే ఆ సంస్థలు తమ సభ్యులను కోల్పోయిన స్థాయి చాలా ఎక్కువగా ఉందని చెప్పవచ్చు. బ్రహ్మోస్ వంటి అధునాతన క్షిపణులతో ఏకకాలంలో బహుళ స్థావరాలపై దాడి చేయడం భారత సైన్యం యొక్క ఖచ్చితత్వం, సామర్థ్యం, ఉగ్రవాద వ్యతిరేక నిబద్ధతను చూపిస్తోంది. ఒక్క ఉమర్ మాత్రమే బతికి ఉండటం మిగతా వారందరూ ఆ దాడిలో చనిపోయినట్లు స్పష్టం చేస్తోంది. ఇది పాకిస్తాన్ భూభాగం నుంచి నడిచే ఉగ్రవాద కార్యకలాపాలకు తీవ్రమైన ఎదురుదెబ్బగా మారింది.అవి ఆపరేషన్ సిందూర్ విజయం, ఉగ్రవాద సంస్థలకు కలిగిన భారీ నష్టానికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఇలాంటి చర్యలు సరిహద్దు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో భారత్ తీసుకుంటున్న చర్యల ప్రభావాన్ని మరింత స్పష్టంగా చూపుతాయి.బీఎల్‌ఏ దాడులు ఇలాగే కొనసాగితే, సీపీఈసీ ప్రాజెక్టుల వేగం మందగించడం, ప్రాంతీయ అస్థిరత పెరగడం తప్పదు. ఈ పరిస్థితి బలూచిస్తాన్‌లోని స్థానిక గుర్తింపు, వనరుల పంపిణీ సమస్యలను పరిష్కరించకపోతే, మరింత తీవ్రమవుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# భవిష్యత్తులో ఎల్కతుర్తి మరింత అభివృద్ధిలో ముందంజ

## రహదారి నిర్మాణంతో గ్రామాలకు కనెక్టివిటీ

## రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హనుమకొండ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:**



ఎల్కతుర్తి జంక్షన్ వద్ద మడిపల్లి ఎల్కతుర్తి జంక్షన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం భవిష్యత్తులో అభివృద్ధిలో మరింత ముందంజలో నిలుస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి జంక్షన్ వద్ద మడిపల్లి నుండి ఎల్కతుర్తి జంక్షన్ వరకు కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ. 13 కోట్లతో చేపట్టిన బీటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్,
కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, కుడా వైస్ చైర్‌పర్సన్ ఌ హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీలతో కలసి సోమవారం శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రహదారి నిర్మాణం పూర్తయితే గ్రామాలకు మండల కేంద్రానికి రహదారి అనుసంధానం ( కనెక్టివిటీ) పెరుగుతుందన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రానికి కోర్టు, విద్యుత్ ఉపకేంద్రం, తహసీల్దార్ కార్యాలయాలు వస్తున్నాయన్నారు. తద్వారా ఎల్కతుర్తి మరింత అభివృద్ధిని భవిష్యత్తులో సాధిస్తుందన్నారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఈ రహదారి నిర్మాణం ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రహదారి నిర్మాణానికి అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సహకరించాలని కోరారు. రోడ్డు నిర్మాణం కావాలని నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు దృష్టికి తీసుకువచ్చారని, దీంతో రహదారి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రహదారి అభివృద్ధి పనులను త్వరగా పూర్తి కావాలని సూచించారు.

ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ రహదారి నిర్మాణంతో కనెక్టివిటీ పెరిగి గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, కుడా సీపీవో అజిత్ రెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఎల్కతుర్తి నుండి దామెర వెళ్లే ప్రధాన రహదారిని మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు

# వైసీపీ డ్యామేజ్ కంట్రోల్ ఎలా

ఒంగోలు, జూలై 6 ఇటీవల జరుగుతున్న పరిణామాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరంగా మారుతున్నాయి. మతపరంగా, కులపరంగా కొందరు చేస్తున్న వ్యాఖ్యలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మెడకు చుట్టుకుంటున్నాయి. కొన్ని వర్గాలను ఆ పార్టీకి దూరం చేస్తున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అధికారికంగా ఒక మీడియా ఉంది. సోషల్ మీడియా సైన్యం ఉంది. ఇటీవల మతపరంగా, కుల పరంగా కొందరు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. అటువంటి వ్యక్తులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాయం అందిస్తుంది అన్నది ఒక ప్రధాన ఆరోపణ. ఆపై ఆ సెక్షన్ మీడియాలో సైతం ఆ వ్యక్తులకు ఎనలేని ప్రాధాన్యం లభిస్తుంది. అయితే ఇక్కడే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డంగా బుక్ అవుతుంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై హిందూ వ్యతిరేక ముద్ర ఉంది. ఇటీవల జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే హిందుత్వవాదం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారు ఉన్నారు. అటువంటి వారిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదరిస్తోంది, ప్రోత్సహిస్తోంది అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో హిందూ వ్యతిరేక ముద్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై విపరీతంగా పెరిగిపోతోంది. కుల పరంగా కూడా చేస్తున్న ఆరోపణలు వికటిస్తున్నాయి. ముఖ్యంగా కాపుల విషయంలో ఆ పార్టీ అతిగా స్పందిస్తోంది. పైగా పవన్ కళ్యాణ్ ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారు కొందరు. ఈ విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు కాపులు.. ఆ సామాజిక వర్గానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దగ్గర ఈ క్రమంలో చేస్తున్న ప్రయత్నాలు మాత్రం వికటిస్తున్నాయిరాష్ట్రంలో వరుసగా జరుగుతున్న పరిణామాల క్రమం వెనుక శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలన్న కుట్ర దాగి ఉంది.

# కేసీఆర్ అసెంబ్లీకి రావాలి- కాళేశ్వరంపై వివరణ ఇవ్వాలి





ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టింది మీరే... కూలింది మీ హయాంలోనే .. ఇప్పుడు మళ్లీ అక్కడికి వెళ్లి గొప్పలు చెప్పుకోవడం కూడా మీరే. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధమేంటి?" అని ప్రశ్నించారు.

ప్రతి పేదవాడి చెమటోడ్చి చెల్లించిన పన్నుల డబ్బుతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లేక కుంగిపోతే, దానికి బాధ్యత వహించాల్సింది బీఆర్ఎస్ నాయకత్వమేనని అన్నారు. గోదావరి జలాలను కృష్ణా పరివాహక ప్రాంతాలకు తరలించే పేరుతో నిర్మించిన ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేసి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

ప్రభుత్వంపై ఎన్ని నిరాధార ఆరోపణలు చేసినా ప్రజలు వాటిని తిరస్కరిస్తూనే ఉన్నారని, అధికార దాహంతో చేస్తున్న రాజకీయాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతున్నారని అన్నారు. నిజంగా ప్రజాహితం కోసం సూచనలు ఇవ్వాలనుకుంటే అసెంబ్లీ వేదిక సిద్ధంగా ఉందని, అక్కడే అన్ని అంశాలపై బహిరంగంగా చర్చిద్దామని కేసీఆర్‌కు సవాల్ విసిరారు.రాష్ట్రంలో ఇప్పటికీ 32 వేల కుటుంబాలు పూరిగుడిసెల్లో జీవిస్తున్నాయని ప్రభుత్వం గుర్తించిందని, రెండో విడత నుంచి నాలుగో విడత వరకు వారికి అత్యంత ప్రాధాన్యంతో ఇందిరమ్మ ఇళు మంజూరు చేస్తామని తెలిపారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం సిద్ధిపేటతో పాటు కొద్ది ప్రాంతాల్లో మాత్రమే ఇళ్లు నిర్మించి, మిగిలిన నియోజకవర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. నిర్మించిన ఇళ్లను కూడా అసంపూర్తిగా వదిలేసిందని అన్నారు. గత పదేళ్లలో ప్రతి ఏడాది లక్ష ఇళ్లు నిర్మించి ఉంటే నేడు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు.

ప్రస్తుతం మెదక్, హైదరాబాద్ సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి చేస్తున్నామని, మహిళల సాధికారతకు ప్రాధాన్యమిస్తూ ఆడబిడ్డల పేరుతో ఇళ్ల పట్టాలు అందిస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో తొలి విడత ఇందిరమ్మ ఇళ్లలో ఇప్పటికే లక్షా 30 వేల ఇళ్ల గృహప్రవేశాలు పూర్తయ్యాయని, మరో 70 నుంచి 75 వేల ఇళ్లు శ్లాబ్ దశకు చేరుకున్నాయని తెలిపారు. కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు.మొదటి విడత విజయవంతం కావడంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టారని, ఈ విడతలో రెండున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామని, ప్రతి నియోజకవర్గంలో రెండు వేల ఇళ్లు నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వివరించారు. ఇందులో 1,500 కొత్త ఇళ్లతో పాటు గతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన 500 రేకుల ఇళ్లు, మొండిగోడల ఇళ్ల పూర్తి కోసం కూడా నిధులు విడుదల చేస్తున్నామని మంత్రి తెలిపారు.

## కాళేశ్వరం చుట్టూ రాజకీయాలు

కరీంనగర్, జూలై 6 తెలంగాణలో వర్షాకాలం ప్రారంభమై గోదావరి నదిలోకి వరద నీరు వచ్చి చేరుతున్న తరుణంలో.. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు చుట్టూ మళ్లీ రాజకీయం వేడెక్కింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నేపల్లి పంప్‌హౌస్‌లోని మోటార్లను తక్షణమే ఆన్ చేసి, ఎగువన ఉన్న రిజర్వాయర్లకు నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేస్తూ.. భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన బృందంతో కలిసి మేడిగడ్డ పర్యటనకు సిద్ధమయ్యారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతాంగానికి నీరందించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ఈ టూర్‌ను ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేసింది.గోదావరిలోకి భారీగా ఇన్-ఫ్లో వస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై ఉన్న రాజకీయ కక్షతోనే కాళేశ్వరం మోటార్లను ఆన్ చేయడం లేదని కేటీఆర్ మండిపడుతున్నారు. కన్నేపల్లి పంప్‌హౌస్‌లోని మోటార్లు సురక్షితంగా ఉన్నాయని, వాటిని ఆన్ చేసి నీటిని పంప్ చేస్తే ఎండిపోతున్న ఆయకట్టుకు ప్రాణం పోయవచ్చని బీఆర్ఎస్ వాదిస్తోంది. కేసీఆర్ నిర్మించిన మహా అద్భుత ప్రాజెక్టును పనికిరానిదిగా చిత్రీకరించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని, దీనిని ఎండగట్టడానికే తాము క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్తున్నట్లు కేటీఆర్ వర్గం స్పష్టం చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పూర్తిగా తోసిపుచ్చింది. మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన పిల్లర్ల వల్ల ప్రస్తుతం అక్కడ నీటిని నిల్వ ఉంచడం ప్రమాదకరమని, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిబంధనల ప్రకారం జూన్ 2027 నాటికి మాత్రమే పునరుద్ధరణ పనులు పూర్తవుతాయని స్పష్టం చేస్తోంది. కేటీఆర్ వ్యాఖ్యలు పూర్తిగా బాధ్యతారాహిత్యంగా, కనీస కామన్ సెన్స్ లేకుండా ఉన్నాయని కొట్టిపారేశారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పుడు డిజైన్ల వల్లే మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి.

## రావులపల్లి లో జనగణన పై అవగాహన కల్పిస్తున్న గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూలై (ప్రజా బలం) వికారాబాద్ జిల్లా:** మరుపల్లి మండలం రావులపల్లి గ్రామంలో జన గణన పైగ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పాలక వర్గ సభ్యులకు గ్రామ పెద్దలకు అవగాహన కల్పిస్తున్న గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, ఒకే దగ్గర ఓటు హక్కు వినియోగించుకోవాలి అలా వినియోగించుకోవడం వల్ల రైతుబంధు కానివ్వండి సంక్షేమ పథకాలు కానీయండి ప్రభుత్వం నుండి వచ్చే నిధులు కానీయండి అన్ని క్రమముగా వస్తాయి కాబట్టి ఒకే దగ్గర జనగణన నమోదు చేయించుకోవాలి మన గ్రామం జిల్లాలోని నెంబర్ వన్ గా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు





**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** నాంపల్లి గాంధీభవన్‌లో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించిన ఎఐసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ నిర్మల్ కూమార్ యాదవ్ టీపీసీసీ మహిళాకాంగ్రెస్ నాయకురాలు నర్మదాసింగ్ ,వినోద్‌సింగ్ ,కరణ్‌కూమార్ ,రమేష్‌బాబు, తదితరులు

# కళ్యాణ లక్ష్మీ, షాదిముబరక్ చెక్కులు పంపిణీ చేసిన

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి...








**సిద్ధిపేట ప్రజాబలం ప్రతినిది** సిద్దిపేట 06 జూలై 2026జిల్లా కేంద్రంలో విపంచి ఆడిటోరియంలో సిద్దిపేట నియోజకవర్గం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదిముబరక్ చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి...

సిద్దిపేట నియోజకవర్గం సంబంధించి 5 మండలాల 200 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, శాదిముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ....

మా ప్రభుత్వం 6 గ్యారెంటీ లు అమలులో 200 యూనిట్ కరెంట్ ఉచితంతో నెలకు ప్రతి ఇంటికి 1200 రూపాయలు ఆదా అవుతుంది. మహిళలకు బస్సు ఉచిత సౌకర్యం కోసం రాష్ట్ర మొత్తం 12వేల కోట్ల రూపాయలు ఆర్టీసీ కి జమ చేసింది.

రాజీవ్ ఆరోగ్య శ్రీ 10లక్షల భీమా, రేషన్ కార్డు లు మరియు సభ్యుల చేరిక రేషన్ కార్డ్ దారులకు ప్రతి ఒక్కరికి సన్నబియ్యం 6 కిలోలు, గ్యాస్ 500 రూపాయలకే అందించడం జరిగింది.

ఇందిరమ్మ ఇళ్లు రాష్ట్ర ప్రభుత్వం ఊహించని విధంగా అద్భుతంగా నిర్మిస్తున్నామని స్వంత ఇంటి కల నెరవేర్చాలని ఎక్కడ కూడా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిర్మాణాలకు కట్టుకుంటున్నారు అలాగే వారి అకౌంట్ లో వారం రోజుల్లో డబ్బులు జమ చేస్తున్నారు.

మా మేనిఫెస్టో లో హామీ ఇచ్చిన సంవత్సరం 3500 ఇల్లు ఒక్కో నియోజకవర్గం నికి ఇవ్వడం జరిగింది.విద్య, వైద్యం లో సైతం అన్ని కూడా పలు కొత్త పథకాలను తీసుకుని వచ్చింది. 3లక్షల పింఛన్లు రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. మహిళలను కోటీశ్వరులను చెయ్యాలని మహిళ సంఘాలకు అనేక పథకాలను తీసుకువచ్చింది. బ్యాంక్ లింకేజీ వడ్డీలేని రుణాలు మాఫీ చేసింది.

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా నీరు పేద కుటుంబ పిల్లలకు మంచి నైపుణ్యాలు శిక్షణ అందించి ఇక్కడ, ఇతర దేశాల్లో ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.

***జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...***

జిల్లా రైతులు పంట మార్పిడి వైపు దృష్టి సారించాలని దీనికోసం కోసం జిల్లా మొత్తం కార్యక్రమాలు నిర్వహించాం.

ఆయిల్ ఫామ్ సాగు కోసం అందరూ ముందుకు రావాలి. ఫ్యాక్టరీ మన జిల్లాలోనే ఉంది దాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.స్థానిక అవసరాలకు సంబంధించిన పంటలు అన్ని మన జిల్లా రైతులు జిల్లాలోనే పండించాలి.సన్నవడ్ల 7 రకాలు విత్తనాలను మాత్రమే పండించాలి వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సదానందం, గ్రంధాలయ చైర్మన్ చంద్రం, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేస్తాం

మొదటి పేజీ తరువాయి

ఎస్ఎల్‌బీసీ ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి 40 టీఎంసీల నీటిని తరలించి 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు, 618 ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలకు సురక్షిత తాగునీరు, అలాగే పారిశ్రామిక అవసరాలకు నీటి సరఫరా అందుతుందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుకు సవరించిన పరిపాలనా అనుమతి వ్యయం సుమారు రూ.12,718 కోట్లు అని తెలిపారు.

పనుల వేగం ఎంత ముఖ్యమైనదైనా, కార్మికుల భద్రత దానికంటే ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. టన్నెల్ అంతటా తగిన లైటింగ్, సమర్థవంతమైన వెంటిలేషన్, సీనియర్ జియాలజిస్టులు, అథారిటీ ఇంజినీర్లు, నిపుణుల నిరంతర పర్యవేక్షణతో పనులు కొనసాగించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.

టన్నెల్ వద్ద పనిచేసే సిబ్బందిని ఇప్పటికే మూడింతలు పెంచినట్లు, అదనపు యంత్రాలు, ప్రత్యేక పరికరాలు, సాంకేతిక నిపుణులను సమీకరిస్తున్నట్లు తెలిపారు. యంత్రాల రవాణా, కస్టమ్స్ అనుమతులు, సాంకేతిక సిబ్బంది నియామకం వంటి అంశాల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డిండి ప్రాజెక్టు, నక్కలగండి రిజర్వాయర్, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, కాలువల నెట్‌వర్క్ పూర్తయితేనే ఎస్ఎల్‌బీసీ పూర్తి ప్రయోజనాలు రైతులకు అందుతాయని మంత్రి తెలిపారు. భూసేకరణ పరిహారాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

హై లెవల్ కెనాల్, లో లెవల్ కెనాల్, ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం, కాలువల సామర్థ్య పెంపు పనులపైనా సమీక్ష నిర్వహించిన మంత్రి, అవసరమైన చోట కాలువలను విస్తరించి భవిష్యత్తులో అదనపు నీటి ప్రవాహాలను సురక్షితంగా మోయగల విధంగా రూపకల్పన చేయాలని అధికారులను ఆదేశించారు.

చివరగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, “ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను జూన్--2028 నాటికి అన్ని విధాలుగా పూర్తి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్టులు దక్షిణ తెలంగాణ రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా, ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించి ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తాయి” అని అన్నారు.

ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) వి. రమేష్ బాబు, ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు అప్రమత్తంగా ఉండాలి : నగర మేయర్ మహంకాళి స్వామి







**పెద్దపల్లి/గోదావరిఖని, జూలై-6, ప్రజాబలం ప్రతినిధి :** వర్షాకాలం దృష్ట్యా విద్యుత్ ప్రమాదాల నివారణకు ఎన్ పి డి సి ఎల్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. వర్షాకాలం దృష్ట్యా తీసుకోవల్సిన ముందస్తు జాగ్రత్తలకు సంభవించి సోమవారం తన ఛాంబర్‌లో టీజీ ఎన్పీడీసీఎల్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఎడిఇ గా నూతనంగా భాధ్యతలు స్వీకరించిన గుండు శ్రీనివాస్ కు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఎన్ పి డి సి ఎల్ వద్ద పరిష్కారం కాకుండా పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను ప్రస్తావించారు. పలు చోట్ల రోడ్డు వెడల్పు కు ఆటంకంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ స్తంభాలను వెంటనే తరలించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. గోదావరిఖని ప్రదాన చౌరస్తా నుండి న్యూ అశోక థియేటర్ వైపు విధ్యుత్ స్తంభాలను తరలించడానికి డిమాండ్ నోట్ ఇవ్వాలని అన్నారు. ఇళ్ల మీద వేలాడుతున్న తీగలను సరిచేయడానికి నగర పాలక సంస్థ చెల్లించిన రూ 17.61లక్షలకు వినియోగ దృవీకరణ పత్రం ఇవ్వాలని అన్నారు. శాలపల్లి రోడ్ లో సోలార్ ప్లాంట్ ప్రక్కన ఉన్న చెట్లకొమ్మలతో తో విధ్యుత్ సరఫరాకు తరచుగా అంతరాయం కలుగుతుందని ఎన్ పి డి సి ఎల్ అధికారులు దృష్టికి తీసుకురాగా మేయర్ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవలసిందిగా ఎన్ టి పి సి అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ సరఫరాలో వర్షాల కారణంగా అంతరాయం ఏర్పడితే తక్షణమే స్పందించేలా 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. కార్పొరేటర్లను సమన్వయం చేసుకుంటూ డివిజన్ లలో ఏ సమస్య వచ్చినా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎన్ పి డి సి ఎల్ అధికారులు వంశీ, జమీల్, నారాయణ తదితరులు ఉన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మేయర్ పరిశీలించారు. నాలుగవ డివిజన్ ఉదయ్ నగర్, పవర్ హౌజ్ కాలనీలో త్వరలో రోడ్డు నిర్మాణం జరపనున్న వీధులను పరిశీలిశీచారు. సప్తగిరి కాలనీ లోని జ్యోతి బా బిసి సంక్షేమ పాటశాల లో సమస్యలను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పెద్ద కాలువను పరిశీలించారు. రామగుండం పట్టణంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు, విద్యుత్ స్తంభాల తరలింపు పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ ఎ.ఇ.మీర్, టి పి ఎస్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బూతు ఎమ్మెల్యే మాకు వద్దు అంటూ చంద్రగిరిలో వైసీపీ ర్యాలీ

చంద్రగిరి బూతులు మాట్లాడే ఎమ్మెల్యే మాకు వద్దు అంటూ చంద్రగిరిలో వైసీపీ నేతలు ర్యాలీ నిర్వహించారు. రిటైర్డ్ జడ్జిపై బూతులు మాట్లాడిన టీడీపీ ఎమ్మెల్యే పులివర్తి నానిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని భూ ఆక్రమణలు పై విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. బూతులు మాట్లాడుతున్న చంద్రగిరి ఎమ్మెల్యే మాకొద్దు బాబోయ్ అంటూ నినాదాలు చేసారు. చిత్తూరు రౌడీయిజం ఇక్కడ వద్దు అంటూ నినాదాలు చేసారు. ర్యాలీలో ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు, ఎమ్మెల్యే తీరుకు వ్యతిరేకంగా నినాదాలు మరింత ముదిరాయి. తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయం మెయిన్ గేట్ ఎదుట బైఠాయించి నిరసన కు దిగారు.

# పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వ భరోసా

# 300 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు నూతి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి, నగర అధ్యక్షులు దీపక్ చౌదరి

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై06 ప్రజాబలం:**ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదల పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనియాడారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులను సోమవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి







ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, తదితరులు హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 300 మంది లబ్ధిదారులకు రూ. 88,78,600 మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి విశేష కృషి జరుగుతోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఎంతో శ్రద్ధ చూపి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో.. ప్రజలకు ఆరోగ్య లబ్ధి చేకూరేలాగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

లబ్ధిదారులకు భోజన సదుపాయం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పొందేందుకు వచ్చిన లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సదుపాయాన్ని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కల్పించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డేబోయిన నర్సింహారావు, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, సత్యనారాయణ రెడ్డి, నాయకులు కోసూరి శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, ఓబీసీ రాష్ట్ర నేత హారికా నాయుడు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు కొర్లపాటి అన్నపూర్ణ, శ్రీ కళా రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ అనుబంధ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగజీవన్ రామ్ కు ఐఎన్టీయూసి నివాళి




**పెద్దపల్లి/గోదావరిఖని, జూలై-6, ప్రజాబలం ప్రతినిధి :** సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టీయూసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు స్థానిక జనక్ భవన్ లో బాబు జగజీవన్ రామ్ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ సదానందం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజియన్ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జగజీవన్ రామ్ 1908 ఏప్రిల్ 4 న బీహార్ రాష్ట్రంలోని భోజపూర్ జిల్లా చంద్వ గ్రామంలో సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి, గాంధీ ప్రోద్బలంతో 1934 నుండి కాంగ్రెస్ పార్టీ లో చురుకైనా కాంగ్రెస్ కార్యకర్తగా పని చేస్తూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గంలో మొట్టమొదటి కార్మీక శాఖ మంత్రిగా పని చేస్తూ అటు పిమ్మట వ్యవసాయ మంత్రిగా రైల్వే మంత్రిగా రక్షణ శాఖ మంత్రిగా పనిచేసిన ఘనత జగజీవన్ రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు వడ్డేపల్లి దాస్, సిగిరి లింగమూర్తి, గడ్డం వెంకటేశ్వర్లు, తాటి రాజయ్య. మనోహర్, పిట్ సెక్రటరీలు కంకల రమేష్, పూసల శ్రీను, వెల్తురు సతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కన్న కొడుకును కడతేర్చిన కసాయి తండ్రి అరెస్ట్.



**ఖమ్మం/కల్లూరు ప్రతినిధి జూలై06 ప్రజాబలం:**ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణంలోని శనివారం రాత్రి కన్న కొడుకుని కడతేర్చిన కసాయి తండ్రినీ పోలీసుల రెస్ట్ చేశారు. చెడు వ్యసనాలకు బానిసై వివిధ నేరాలకు పాల్పడుతూ పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చిన కొత్తపల్లి సీతారాములు చెడు వ్యసనాలకు సరిపడా డబ్బులు లేకపోవడంతో అతని కుటుంబంతో సహా ఉంటున్న ఇల్లు అమ్మకానికి బేరాలు తీసుకొస్తుండగా అతని భార్య కుమారుడు కిరణ్ ఒప్పుకోకపోవడంతో పలుమార్లు కుమారుడిని ఇల్లు ఖాళీ చేయమని చెప్పినా వినకపోవడంతో కుమారుడిని చంపితేనే అతడికి ఇల్లు అమ్ముకోవటం వీలవుతుందని భావించి ముందస్తు పథకం ప్రకారం నిందితుడు సీతారాములు జులై 3న సాయంత్రం తన కుమారుని కల్లూరు లో ఉన్న ఒక బెల్ట్ షాపుకి తీసుకెళ్లి మద్యం తాపించి గాడ నిద్రలో ఉండగా పథకం ప్రకారం సీతారాములు కిరణ్ కుమార్ తలపై రోకలిబండతో గట్టిగా మోదీ రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతుండగా కొడుకు చనిపోయాడని భావించి సీతారాముల తన యొక్క ఆటోలు అక్కడ నుంచి పరారయ్యాడు. గత రెండు రోజులుగా ఆంధ్రప్రదేశ్లోని తిరువూరు, విసన్నపేట ప్రయాణ ప్రాంతాలలో తిరుగుతూ సోమవారం కల్లూరు వైపునకు ఆటోలో వస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు అతనిని వెతుకుతున్న పోలీసులు ముగ్గు వెంకటాపురం గ్రామం వద్ద సీతారాములను అదుపులోకి తీసుకొని విచారించగా సీతారాములు నేరం ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి ఆటో నేరనుకో ఉపయోగించిన రోకలి బండను పలువురు సమక్షంలో సీజ్ చేశారు. అనంతరం ముద్దాయిని రిమాండ్ నిమిత్తం సత్తుపల్లి కోర్టులో హాజరు పరిచారు.

# ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి

## రేపటిలోగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 100 శాతం పూర్తి చేయాలి
## పంపిణీ చేసిన ప్రతి ఎన్యుమరేషన్ ఫారాన్ని బీఎల్‌వోలు తిరిగి సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
## ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్‌వోలు మాత్రమే పంపిణీ చేయాలి
## :: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 06 కలెక్టరేట్** సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి,వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ దాదాపు పూర్తయిందని, రాష్ట్రవ్యాప్తంగా రేపటిలోగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.ఇళ్లకు వెళ్లిన సమయంలో తాళం వేసి ఉంటే వాటిని 'అబ్సెంట్'గా నమోదు చేయాలని, అవసరమైతే తర్వాత మరోసారి సందర్శించి ఫారాలను అందజేయాలని సూచించారు.

పంపిణీ చేసిన ప్రతి ఎన్యుమరేషన్ ఫారాన్ని బూత్ లెవల్ అధికారులు తిరిగి సేకరించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా డిజిటలైజేషన్ ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. తప్పుడు సమాచారం అందిస్తే ఆర్.పి.ఐ యాక్ట్ సెక్షన్ 31 ప్రకారం చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాన్ని ఎలా పూరించాలో వివరించడంలో ఇబ్బంది పడుతున్న బీఎల్‌వోలకు సూపర్‌వైజర్లు సహకరించాలని, ఎన్నికల నమోదు అధికారులు ,సూపర్‌వైజర్ల పనితీరును




నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైన చోట అనుభవం ఉన్న వాలంటీర్లను నియమించి బీఎల్‌వోలకు సహకారం అందించాలని తెలిపారు.

ప్రతి ఓటరికి ఒక ఎన్యుమరేషన్ ఫారాన్ని అందజేసి, పూరించిన ఫారాన్ని మాత్రమే తిరిగి తీసుకోవాలని, రెండు ఫారాలను ఒకేసారి తిరిగి తీసుకుంటున్నారనే వార్తలు వస్తున్నాయని, అలాంటి విధానం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుసరించరాదని స్పష్టం చేశారు. పూరించిన ఎన్యుమరేషన్ ఫారాలపై తప్పనిసరిగా ఓటర్ల సంతకాలు ఉండేలా చూడాలని ఆదేశించారు.

ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్‌వోలు మాత్రమే పంపిణీ చేయాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు లేదా బూత్ లెవల్ ఏజెంట్లు ఫారాలను పంపిణీ చేయరాదని స్పష్టం చేశారు. ఓటర్ల చిరునామాలను గుర్తించడంలో మాత్రమే బీఎల్ఏలు బీఎల్‌వోలకు సహకరించవచ్చని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 98 శాతం పూర్తయిందని,మంగళవారం నాటికి 100 శాతం పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 13.88 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని, ఫారాల పంపిణీ పూర్తవుతున్న నేపథ్యంలో డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

పనితీరు తక్కువగా ఉన్న బూత్ లెవల్ అధికారులకు బీఎల్‌వోలు సూపర్వైజర్లు, వాలంటీర్ల సహకారాన్ని అందిస్తూ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, వారి సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియను కొనసాగిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి, ఏఈఆర్ఓ తహసిల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల సూపరిండెంట్ సలీం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సంక్షేమం, భద్రత, మౌలిక సదుపాయాలపై సమావేశం



**పెద్దపల్లి/గోదావరిఖని, జూలై-6, ప్రజాబలం ప్రతినిధి :** రామగుండం ఏరియా 1లో నిర్మాణాత్మక సమావేశం జీఎం కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రతినిధులు మరియు ఆర్జీ 1 వివిధ విభాగాల అధికారులతో ఆర్జీ.1 యస్ ఓ టు జీఎం చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యస్ఓటు జీఎం మాట్లాడుతూ గత నెలలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలలో కొన్ని ఇప్పటికే పరిష్కారమయ్యాయని, మరికొన్ని పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయన్నారు. మిగతా సమస్యలను కూడా సానుకూల వాతావరణంలో దశలవారీగా పరిష్కరించేందుకు యాజమాన్యం కట్టుబడి ఉందన్నారు. కార్మికుల సంక్షేమం, భద్రత, మౌలిక సదుపాయాలు, వైద్య సేవలు, నీటి సౌకర్యం, భూగర్భ గనుల్లో అవసరమైన సామగ్రి సరఫరా, లైటింగ్, హ్యాండ్ గ్లోవ్స్, వాటర్ స్ప్రింక్లర్లు, గిర్డర్ల మార్పిడి, కార్యాలయ సదుపాయాల మెరుగుదల, కంప్యూటర్ల ఏర్పాటు, పర్సనల్ విభాగానికి సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. గత సమావేశంలో ప్రస్తావించిన పలు అంశాలపై యాజమాన్యం చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. గనుల్లో కార్మికులకు హ్యాండ్ గ్లోవ్స్, లైట్లు అందజేయడం, పెండింగ్‌లో ఉన్న సామగ్రి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడం, గిర్డర్ల మార్పిడి పనులు కొనసాగించడం, వాటర్ స్ప్రింక్లర్ల కొనుగోలు చర్యలు చేపట్టడం, పర్సనల్ విభాగంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. అలాగే వైద్య పరీక్షలు, బీపీ, ఈసీజీ యంత్రాల నిర్వహణ, కాలిబ్రేషన్ పనులు సక్రమంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లగౌడ్, సెంట్రల్ సెక్రటరి కే.స్వామీ, డిప్యూటీ బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీను, అధికారులు ఎ. ఆంజనేయులు ఏజీఎం, ఐఈడీ, ఏరియ ఇంజనీర్ రాజాజీ, డాక్టర్ కారం పద్మ, ఎల్. రమేష్ ఏజెంట్, డి. రమేష్ ఓసి.5 పీఓ, కె.డి.ఎన్. వరప్రసాద్ డీజీఎం.సివిల్, డిజియం సి.యస్.పి ఫైడిశ్వర్, డిజియం ఏరియా వర్క్ షాఫ్ జితేందర్ సింగ్, ఎం. రవీందర్ రెడ్డి పర్సనల్ మేనేజర్, స్టాటుటరి మేనేజర్ రమేష్ బాబు, డివైపియం వేణు, సెక్యురిటి అధికారి వీరారెడ్డి, యూనియన్ ప్రతినిధులు ఎం.మహేష్, ఎస్. రాజు, మల్లికార్జున్, జి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్ రెడ్డి ,బావ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 6(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**అపోలో ఆసుపత్రిలో ప్రమాద బాధితుడిని పరామర్శించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సోమవారం:హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి గారి బావ,లాల్ రెడ్డి గారిని,తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పరామర్శించారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన లాల్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు స్పీకర్ ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ , ఓఎస్డీ వెంకట్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ యాదవ్ , మర్పల్లి సర్పంచ్ రామేశ్వర్ ,తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ప్రెస్ క్లబ్ అన్ని జర్నలిస్టుల సంఘాలదే జిల్లా కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (హెచ్-143) వినతి పత్రం



**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి జూలై – 06:** వేములవాడ పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని అన్ని జర్నలిస్టు సంఘాలకు సమానంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (హెచ్-143) సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలోజిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేములవాడ ప్రెస్ క్లబ్ భవనం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ప్రభుత్వ నిధులతో నిర్మించబడిన జర్నలిస్టుల అందరి ఆస్తి అని ఈ భవనం ఒక్క జర్నలిస్టు సంఘానికి మాత్రమే పరిమితం కాకుండా,వేములవాడ ప్రాంతంలోని అన్ని జర్నలిస్టులకు వర్తింపజేయాలని వృత్తిపరమైన అవసరాలు, సమావేశాలు,శిక్షణా కార్యక్రమాలు,సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ కోసం ఏర్పాటు చేయుటకై వినతిపత్రంలో పేర్కొన్నారు. గుర్తింపు పొందిన వేములవాడ ప్రాంతంలోని అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులకు ఎలాంటి వివక్ష లేకుండా వినియోగించుకునేలా చేయాలని జిల్లా కలెక్టర్ నీ కోరారు. కార్యక్రమంలో. వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులు జితేందర్, ఉపాధ్యక్షులు సిహెచ్.దేవరాజు, విష్ణు, జబ్బార్, పంపరి నాగరాజు,ఫాహద్, జిల్లా రమేష్, కముటాల విజయ్, చౌటుపల్లి వెంకటేష్, షబ్బీర్, ఇమ్రాన్, అజర్ లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ దివాకర టీఎస్.

### ముఖ్యమంత్రి బహిరంగ సభకు జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధం.

### సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్ల పై అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్.

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై06 ప్రజాబలం:**జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ముఖ్యమంత్రి ర్యటన కోసం అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురం(మత్కెపల్లి) వద్ద నిర్వహించనున్న బహిరంగ సభ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల





రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించి, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కోసం పకడ్బందీ చర్యలపై వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జూన్ 30న భారీ బహిరంగ సభ నిర్వహించి రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ, అప్పటి భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు. ఉప ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమీక్షలో కూడా వాతావరణ పరిస్థితులు అనుకూలించిన తర్వాత కొత్త తేదీని నిర్ణయిస్తామని వెల్లడించినట్లు తెలిపారు.

వాతావరణ శాఖ జూలై 6వ తేదీ వరకు భారీ వర్షాల సూచనలు ఇచ్చిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పరిస్థితులను నిరంతరం పరిశీలించిందన్నారు. అయితే ఊహించినంతగా వర్షాలు నమోదు కాకపోవడంతో సభ నిర్వహించాల్సిన ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రౌండ్ పరిస్థితులను అంచనా వేస్తున్నామని అన్నారు.

ప్రస్తుతం సభా ప్రాంగణం దాదాపు పూర్తిగా ఎండిపోయి కార్యక్రమం నిర్వహించేందుకు అనుకూలంగా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు, ప్రాంగణ పరిస్థితులు, ఇతర అంశాలపై వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించిన తేదీని ప్రభుత్వం త్వరలో అధికారికంగా ఖరారు చేస్తుందని, తేదీ నిర్ణయమైన వెంటనే ప్రజలకు అధికారిక సమాచారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అప్పటివరకు అన్ని శాఖలు పూర్తి సన్నద్ధతతో ఉండి అవసరమైన ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని మిగిలిన పనులు సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు: కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జులై 6:**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ మాలతి లతో కలిసి అదనపు కలెక్టరు (79) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయానికి సేఫ్ లాకర్ విరాళం



**వేములవాడ ప్రజాబలం దినపత్రిక జూలై –06** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సోమవారం రోజున ఇండియన్ బ్యాంక్ వేములవాడ శాఖ ఆధ్వర్యంలో సుమారు 50000/- వేల విలువైన గోద్రెజ్ సేఫ్ లాకర్ నీ విరాళంగా అందజేశారు. బ్యాంకు అధికారులకు ఆలయ ఈవో ఎల్. రమాదేవి అభినందించి దేవస్థానం తరుపున స్వామి వారి శేష వస్త్రం లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# పాము కాటుతో కౌన్సిలర్ తండ్రి మృతి



**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి జూలై –06** వేములవాడ పట్టణంలోని ఏడవ వార్డు కౌన్సిలర్ ఏళ్ల శ్రీనివాస్ తండ్రి రాజయ్య సోమవారం రోజున పాముకాటుతో మృతి చెందాడు అకస్మాత్తుగా పాము కాటు గురైన రాజయ్య అమృతదేహానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు , వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, ఏరియా ఆసుపత్రిలో రాజయ్య మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల శ్రీనివాస్ కుటుంబానికి పితృవియోగం కలగడం అత్యంత బాధాకరమని రాజయ్య మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని వారి కుటుంబానికి మేమందరం అండగా ఉంటామని పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు పట్టణ ప్రజలు ఎల్లప్పుడు తోడుగా నిలుస్తారని వారన్నారు.

## సాఫ్ట్వేర్ ఉద్యోగిని దారుణ హత్య

కోవూరు పశ్చిమగోదావరి జిల్లా తాడేరులో అనంతవాణి(32) అనే సాఫ్ట్వేర్ ఉద్యోగినిని ఆటో డ్రైవర్ శ్యాంబాబు కత్తితో పొడిచి చంపాడు. ఐదేళ్లుగా రిలేషన్లో ఉన్న ఆమె తనను దూరం పెడుతోందనే కక్షతో అర్ధరాత్రి ఇంటికెళ్లి ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడు.

## చిన్నారి తప్పిపోయి నెల.. ఆచూకీ తెలిసేదెలా

తునికి చెందిన చిన్నారి జ్ఞానేశ్వరి (జానూ) అదృశ్యమై నెల రోజులు గడిచింది. గత నెల 6న ఇంటి సమీపంలో తండ్రి కోసం వెతుకుతూ వెళ్లిన ఆ పాప ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. పోలీసులు ఆ ప్రాంతాన్ని రోజుల తరబడి గాలించినా ఫలితం లేకపోయింది. తమ బిడ్డ క్షేమంగా తిరిగొస్తుందనే ఆశతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతూన్నారు. అధికార యంత్రాంగం వివిధ పద్దతులు, కోణాలలో గాలింపు కొనసాగిస్తోంది.

# జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

# మంత్రి వివేక్ వెంకటస్వామి

**వివేక్ వెంకటస్వామి నాకు మీడియాతో సంబంధం ఉంది**
**పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు**

**అభివృద్ధి కార్యక్రమాలను పేద ప్రజలకు చేర్చడంలో మీడియా ముందుండాలి**
**జిల్లా కలెక్టర్ కె హైమావతి**








**సిద్ధిపేట ప్రజాబలం ప్రతినిధి**సిద్ధిపేట 06 జులై 2026. జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.

సోమవారం సిద్దిపేట ఐడిఓసి లో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ కే హైమావతితో కలిసి జిల్లాలోని జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, ఆత్మ కమిటీ చైర్మన్, సభ్యులు, డిపిఆర్ఓ రవికుమార్, ఐ అండ్ పి ఆర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూపాల్, జర్నలిస్టులు, మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది తిరుపతి నాయక్, రాంబాబు, రాములు, మల్లికార్జున్, మహేష్, బావొద్దీన్, నీరజా, రేణుక, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జర్నలిస్టు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని తెలిపారు. అర్హత ఉన్న జర్నలిస్టులందరికీ మీడియా అక్రిడిటేషన్ కార్డులను అందిస్తున్నామని తెలిపారు. దానిలో భాగంగా సిద్దిపేట జిల్లాలో ఈరోజు జర్నలిస్టులతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి కార్డులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంతమంది జర్నలిస్టులను ఒకేసారి కలుసుకొని వారితో మమేకమవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసే తెలంగాణ మీడియా లేకపోవడంతో ప్రొఫెషనల్ గా మీడియా సంస్థను స్థాపించి ఉద్యమ తీవ్రతను ప్రజలలోకి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. ప్రస్తుతం మీడియా యువతతో ప్రొఫెషనల్ గా చాలా అడ్వాన్స్ గా ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో టాప్ ప్రయార్టీలో జర్నలిస్టులకు అవకాశం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులు నాణ్యమైన వైద్య సేవలను రాష్ట్ర ప్రజలకు అందిస్తుందని ఆ సేవలను జర్నలిస్టులు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం నిమ్స్ లాంటి ముఖ్యమైన ఆసుపత్రిలో కూడా విజయవంతంగా పనిచేస్తుందని తెలిపారు. అదేవిధంగా జర్నలిస్టులకు ఇచ్చే ప్రత్యేక హెల్త్ కార్డులు సరిగా ఉపయోగం అయ్యేలా నెట్వర్క్ ఆసుపత్రులలో ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే మంచి పథకాలను ప్రజల్లోకి మరింత వెళ్లేలా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఏమైనా పొరపాట్లు ఉంటే ఎత్తిచూపాలని వాటిని ప్రభుత్వం సరి చేసుకుంటుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అభివృద్ధికి మరియు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మెదక్ ఎంపీ రఘునందన్ రావు విజ్ఞప్తి మేరకు తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు వదిలిన జర్నలిస్ట్ లక్ష్మారెడ్డి కుటుంబాన్ని ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు నాకు ఇద్దరికీ మీడియాతో సంబంధం ఉందని నేను గతంలో మీడియాలో కంట్రిబ్యూటర్ గా పనిచేశానని, మంత్రివర్యులు ఒక మీడియా సంస్థకు అధిపతిగా ఉన్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుగా పనిచేసిన నాకు జర్నలిస్టుల సమస్యలు తెలుసని వాటి పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి సిద్దిపేటకు మరియు మండల కేంద్రాలకు వచ్చి కుటుంబంతో జీవిస్తూ జర్నలిస్టులుగా పని చేస్తూ ఉంటారని ప్రతి జర్నలిస్టుకు అదనంగా నిధులు మంజూరు చేస్తూ ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని అన్నారు. జనంలోకి మంచిని తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వం పథకాలలో లోపాలను కూడా ఎత్తి చూపేది జర్నలిస్టులని వారు ఎత్తిచూపే లోపాలను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. జర్నలిస్టుల అందరికీ హెల్త్ కార్డులు కార్పొరేట్ లెవెల్లో పని చేసేలా చూడాలనీ అన్నారు. జర్నలిస్టుగా పనిచేస్తూ తెలంగాణ ఉద్యమ సమయంలో దీక్షలు చేసి దీక్ష శిబిరంలోని చనిపోయిన జర్నలిస్టు లక్ష్మారెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

జిల్లా కలెక్టర్ కె హైమావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద కోసం ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్లు ఉచిత కరెంటు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయలకు పెంపు, నూతన రేషన్ కార్డుల పంపిణీ, ప్రభుత్వ విద్యా, వైద్యం బలోపేతం, మహిళల అభివృద్ధి తదితర అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని వాటిని పేద ప్రజలకు చేర్చడంలో మీడియా ముందుండాలని సూచించారు.

## ఘనంగా మణుగూరులో పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన డీజీపీ సి.వి.ఆనంద్





**చంద్రుగొండ /కొత్తగూడెం జులై 6 ప్రజబలం ప్రతినిధి.**మణుగూరు పట్టణంలో నూతనంగా నిర్మించిన పోలీసు స్టేషన్ భవనాన్ని సోమవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు. జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడంతో పాటు ప్రజలకు ఆధునిక సౌకర్యాలతో కూడిన మెరుగైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో మణుగూరులో నూతనంగా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించినట్లు డీజీపీ తెలిపారు.అలాగేమహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ మానిటరింగ్ సెల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ సహకారంతో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం పూర్తయిందని, ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రజల ప్రాణాలు,ఆస్తులు,హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు.రాష్ట్రంలో నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతూ సమర్థవంతంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించగలుగుతున్నామని డీజీపీ తెలిపారు.నేరాల నియంత్రణ, దర్యాప్తు, సీసీటీవీ నిఘా, సైబర్ నేరాల విచారణ వంటి అంశాల్లో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందన్నారు.మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా సమాజాన్ని వినాశన దిశగా నడిపిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. భావితరాలను ఈ ప్రమాదం నుంచి కాపాడేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఈగల్ వంటి ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసి, కింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు సమన్వయంతో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాలు, ట్రాఫిక్ రహదారి ప్రమాదాల నివారణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేసే ముఠాలను తీవ్రవాదుల మాదిరిగానే పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ నూతన పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ మానిటరింగ్ సెల్‌ను ప్రారంభించి, పోలీస్ స్టేషన్‌లో కల్పించిన ఆధునిక మౌలిక సదుపాయాలను పరిశీలించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు సత్వర, పారదర్శక పోలీసు సేవలందించడంలో జిల్లా యంత్రాంగం పోలీసు శాఖతో సమన్వయంగా పనిచేస్తోందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ నూతన పోలీస్ స్టేషన్ దోహదపడుతుందని పేర్కొన్నారు.అనంతరం డీజీపీ, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో కలిసి పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ప్రజలకు స్నేహపూర్వక, పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పోలీసు సేవలు అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సింగరేణి సంస్థ ప్రతినిధులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై06 ప్రజాబలం:**ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిశీలించి, పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సానుకూల దృక్పథంతో పరిశీలించి, అర్హత ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



ఖమ్మం అర్బన్ మండలం 15వ డివిజన్‌కు చెందిన సయ్యద్ రహమత్ బీ తాను అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని, సొంత ఇంటి స్థలం కూడా లేదని, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు పంపిస్తూ, నిబంధనల మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

తిరుమలాయపాలెం మండలానికి చెందిన భానురేఖ టేకులపల్లి మహిళా ప్రాంగణంలో ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసినప్పటికీ, ఏఎన్ఎం సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ విషయంలో అధికారులు స్పందించడం లేదని దరఖాస్తు సమర్పించగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి విచారించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

నేలకొండపల్లి మండలం రెవెన్యూ గ్రామానికి చెందిన లక్కం వెంకన్న, బక్కయ్య, శ్రీనివాస్ లు సర్వే నంబర్లు 993లో 23 గుంటలు, 616లో 15 గుంటలు, 1004లో 12 గుంటలు, 1005లో 12 గుంటల భూమి ఉందని, సాధా బైనామా కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ పాస్ పుస్తకాలు అందలేదని తెలపగా, సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ విచారించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన వంగర రమాదేవి తన కుమార్తెకు కళ్యాణలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని తెలపగా సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ అర్హత మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిఆర్ఓ సిహెచ్ రాముర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### పదవి విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై06 ప్రజాబలం:**ప్రభుత్వ ఉద్యోగం ఒక బాధ్యతతో కూడినదని, బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.

సోమవారం కలెక్టరేట్ లో జూన్ 30 నాటికి పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు.

ఇంటర్మీడియట్ విద్యాశాఖ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెనుబల్లిలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సయ్యద్ యూసుఫ్, రెవెన్యూ శాఖలో తహసీల్దార్‌గా పనిచేసిన ఎస్.వి. నారాయణమూర్తి, హౌసింగ్ శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేసిన పి. సాయిరాం రెడ్డి, పశుసంవర్ధక శాఖ పరిధిలో మధిర ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన ఎస్. చంద్ర భగీరథి దేవి, రెవెన్యూ శాఖలో గిర్దావర్‌గా పనిచేసిన అల్లం రవికుమార్, విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసిన షేక్ మదార్, ఇంటర్మీడియట్ విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన అయూబ్ ఖాన్, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసిన కె. వెంకన్న, గిరిజన సంక్షేమ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన షేక్ హసన్ పాషా, ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసిన తేజావత్ పెంటయ్య, జిల్లా ఉపాధి కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసిన ఎం. సిద్దిక్ పదవీ విరమణ పొందారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగం ఒక బాధ్యతతో కూడినదని, సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో అంకితభావంతో సేవలందించిన ప్రతి ఉద్యోగి అభినందనీయుడని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయని పేర్కొన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని కోరుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తీరానికి కొట్టుకొచ్చిన మత్స్యకారుడి మృతదేహం

విశాఖపట్నం సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల్లో ఒకరి మృతదేహం పోలవరం సముద్ర తీరంలో సోమవారం ఉదయం కొట్టుకొచ్చింది. మృతుడు ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలేనికి చెందిన చోడిపల్లి సింహాద్రిగా గుర్తించారు. సింహాద్రికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మిగిలిన గల్లంతైన మత్స్యకారుల కోసం గాలింపు కొనసాగుతోంది.


# మచిలీపట్నం బలరాంపేటలో మద్యం మత్తులో వీరంగం..

### రెండు వర్గాల మధ్య ఘర్షణ



కృష్ణాజిల్లా మచిలీపట్నం పట్టణంలోని బలరాంపేటలో మద్యం మత్తులో జరిగిన ఘర్షణ ఆదివారం సాయంత్రం ఉద్రిక్తతకు దారితీసింది. రెండు వర్గాల మధ్య చోటుచేసుకున్న గొడవ చిలికి చిలికి గాలి వానలా మారింది....దీంతో పలువురికి గాయాలయ్యాయి...ఘటన అనంతరం న్యాయం చేయాలని కోరుతూ బలరాంపేట వాసులు ఆర్‌పేట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. అయితే అక్కడ కూడా ఇరు వర్గాల వ్యక్తులు మరోసారి ఒకరిపై ఒకరు దాడికి దిగడంతో పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.వెంటనే అప్రమత్తమైన పోలీసులు గొడవపడుతున్న వారిని చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం ఇరు వర్గాల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన ఆర్‌పేట పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# శతాధిక వృద్ధురాలు నవనీతమ్మకు ప్రత్యేక విఐపి బ్రేక్ దర్శనం



తిరుమల ఈ రోజు 116 ఏళ్ల వృద్ధ భక్తురాలు నవనీతమ్మ, ఆమె కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి ప్రత్యేక విఐపీ బ్రేక్ దర్శనం విజయవంతంగా కల్పించామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.

తరువాత రంగనాయకుల మండపంలో టీటీడీ ఈఓ ముద్దాడ రవిచంద్ర వేదపండితులతో వేదాశీర్వచనం చేయించి, పట్టువస్త్రం కప్పి, తీర్థప్రసాదాలు అందజేశారు. నవనీతమ్మ గారికి నమస్కరించి ఆశీర్వాదం కూడా తీసుకున్నారని అన్నారు.

ఈ సందర్భంగా నవనీతమ్మ రి మనవదు దిక్పతీ మాట్లాడుతూ, “మా అమ్మమ్మ కోరికను నెరవేర్చి, మా కుటుంబ సభ్యులందరికీ శ్రీవారి దర్శన భాగ్యం కల్పించిన టీటీడీకి, టీటీడీ ఛైర్మన్ కి హృదయపూర్వక ధన్యవాదాలు.” అని తెలిపారు.

నవనీతమ్మ ను గుర్తించడంలో తమ వంతు సహకారం అందించిన సోషల్ మీడియా మిత్రులందరికీ, అలాగే వెంటనే స్పందించి ఆమెను గుర్తించిన టీటీడీ విజిలెన్స్ అధికారులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక భక్తురాలి జీవితకాల కోరిక నెరవేరిన ఈ సందర్భం మా అందరికీ ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని కలిగించిందని అయన అన్నారు.

# ముత్తంగి వద్ద భారీగా రేషన్ బియ్యం పట్టివేత

సంగారెడ్డి ముత్తంగి ముంబై జాతీయ రహదారి వద్ద ఎప్పోటీ ఎ పోలీసులు వాహనాల తనిఖీలు ,లారీలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టివేసారు. 21క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారు. సికింద్రాబాద్ మచ్చ బొల్లారం నుండి గుజరాత్ రాష్ట్రం తరలిస్తున్నట్లు గుర్తించారు. బియ్యం లారీని స్థానికంగా ఉన్న శ్రీరామ్ గోదాంకు తరలించారు.

# నాంపల్లి కోర్టులో అగ్నిప్రమాదం

హైదరాబాద్ నాంపల్లి క్రిమినల్ కోర్టు ప్రధాన భవనంలో ఆదివానం అర్ధరాత్రి దాటాక భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మూడో అంతస్తులోని ఒక గదిలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే ఫైర్ అధికారులకు సమాచారం అందించారు. రెండు ఫైరింజన్లతో సకాలంలో స్పందించిన సిబ్బంది మంటలు రికార్డు రూమ్లకు వ్యాపించకుండా అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# బీచ్ షాక్స్కు వ్యతిరేకంగా విశాఖ బీచ్ రోడ్లో వైసీపీ మహిళా విభాగం నిరసన

విశాఖపట్నం విశాఖ బీచ్ రోడ్లో వైసీపీ మహిళా విభాగం నిరసన కు దిగింది. బీచ్ షాక్స్ వద్దంటూ నినాదాలు మిన్నంటాయి. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన మహిళలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. నల్ల బెలూన్లలు రిబ్బన్లతో ర్యాలీలో పాల్గొన్నారు. బీట్ షాక్స్ జీవో రద్దు చేయాలని డిమాండ్ చేసారు. బీచ్ షాక్స్ పై ప్రభుత్వం విడుదల చేసిన జీవోలు తగలబెట్టారు. మందు బాటిల్స్ పగలగొట్టి వినూత్న తరహాలో నిరసన తెలిపారు.

# మద్యం మత్తులో ట్రాక్టర్ చోరీ

కామారెడ్డి నలుగురు యువకులు మద్యం మత్తులో గ్రామపంచాయితీ ట్రాక్టర్ ను ఎత్తుకెళ్లారు. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఫుల్ గా మద్యం సేవించి గ్రామ పంచాయతీకి సంబంధించిన చెత్త ట్రాక్టర్ ను ఎత్తుకెళ్లారు. గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో పార్కింగ్ చేసిన ట్రాక్టర్ ను దొంగతనం చేసి తీసుకెళ్తున్న క్రమంలో గ్రామ పంచాయితీ ప్రహరీ గోడను ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో గోడ ధ్వంసం అయింది. దొంగతనంకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలలో రికార్డు అయ్యాయి. గ్రామ సర్పంచ్ సాయగౌడ్, గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. దొంగతనం చేసిన వ్యక్తిని పట్టుకొని దేహశుద్ధి చేసారు. మరో ముగ్గురు పరారీలో వున్నారు. మద్యం మత్తులో దొంగతనానికి పాల్పడ్డట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్..

## 12 మంది విద్యార్థులకు అస్వస్థత

బాన్సువాడ కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ చోటు చేసుకుంది. పన్నెండు మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో విద్యార్థుల ఇబ్బందులు పడ్డారు. వారిని పాఠశాత సిబ్బంది బాన్సువాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరికి చికిత్స కొనసాగుతోంది. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందపి వైద్యులు వెల్లడించారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి.

### జిల్లా ప్రగతికి కార్యాచరణ వేగవంతం.
### మేడారం మాస్టర్ ప్లాన్ పై ప్రత్యేక దృష్టి సారించాలి.
### :మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జులై 06**సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మేడారం ఆలయ అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, ఐడీఓసీ పనుల పురోగతి, రామచంద్రపురం భూసర్వే, పైలాన్ నిర్మాణం, వర్షాల పరిస్థితి, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన సన్నాహక చర్యలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ శాఖ ద్వారా సుమారు రూ.6,000 కోట్ల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ములుగు జిల్లాలో పర్యటించే సందర్భంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. జాతీయ రహదారి పక్కన గట్టమ్మ దేవాలయం సమీపంలో పంచాయతీరాజ్ రోడ్డు పనులకు భూమిపూజ, నూతన కలెక్టరేట్, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, కేంద్రీయ విద్యాలయం, పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్, కరకట్టల నిర్మాణం తదితర కీలక అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలను ఒకే శిలాఫలకంపై పొందుపరిచి, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

మేడారం సమ్మక్క--సారలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఆలయ పరిసరాల్లో భూసేకరణ, రహదారుల విస్తరణ, క్యూ లైన్ల పునర్వ్యవస్థీకరణ, అతిథి గృహం, ఆసుపత్రి, కాటేజీలు, పార్కింగ్, పారిశుధ్య సదుపాయాలు, జంపన్న వాగు పరిసరాల అభివృద్ధి తదితర అంశాలతో సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. ప్రకృతి అందాలను పరిరక్షిస్తూ పర్యాటక అభివృద్ధికి




అనుగుణంగా పనులు చేపట్టాలని, గట్టమ్మ దేవాలయం, పంచాయతీరాజ్ పైలాన్, ట్రైబల్ యూనివర్సిటీ, కలెక్టరేట్ తదితర ప్రాంతాలను అనుసంధానిస్తూ ములుగు జిల్లాను ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధి పనుల్లో పూజారులు, స్థానిక ప్రజలు, అధికారులు పరస్పర సహకారంతో ముందుకు రావాలని కోరారు.

యుద్ధ ప్రాతిపదికన జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రామచంద్రపురం పరిధిలోని 10,600 ఎకరాల భూముల రీసర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్, రామప్ప--లక్నవరం పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు చేపట్టాలని, రైతులకు యూరియా కొరత లేకుండా తగిన నిల్వలు, సరఫరా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, పట్వారిపల్లె, సర్వాపురం గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు సర్వేయర్ల ప్రత్యేక బృందాలను సిద్ధం చేయాలని సూచించారు.

వర్షాకాలంలో తాగునీరు కలుషితం కాకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, అటవీశాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలను అందుబాటులో ఉంచి విస్తృతంగా మొక్కల నాటకం చేపట్టాలని ఆదేశించారు.

అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ముందుగా మేడారం ఆలయానికి సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, రైతుబంధు, ఉద్యోగుల జీతాల చెల్లింపులు పూర్తయిన వెంటనే పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేసే చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల అవకాశాలను ముందుగానే అంచనా వేసి లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకల పరిసర గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి సరఫరాలో కలుషితం కాకుండా పైప్‌లైన్ లీకేజీలను వెంటనే సరిచేయాలని, నీటి నిల్వ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వాగులు, వంకలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో గర్భిణీలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిని అవసరమైతే ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా పరిపాలన, పోలీసు, ఎండోమెంట్స్, పారిశుధ్య, వైద్య, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ని మర్యాదపూర్వకంగా కలిసిన పర్యావరణ, అటవీశాఖల నూతన ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్



శైలజా రామయ్యర్ కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సురేఖ

శైలజా రామయ్యర్ పర్యవేక్షణలో అటవీ, పర్యావరణ శాఖలు బాగా రాణించాలని ఆకాంక్షించిన మంత్రి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాల మేరకు పర్యావరణ, అటవీశాఖలు మరింతగా రాణించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని నిర్దేశం

అటవీ, పర్యావరణ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న కార్యక్రమాలపై మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ మధ్య సంక్షిప్తంగా చర్చ

పర్యావరణ, అటవీశాఖల ప్రిన్సిపల్ సెక్రటరీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శైలజా రామయ్యర్ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ శైలజా రామయ్యర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. శైలజా రామయ్యర్ నేతృత్వంలో అటవీ,పర్యావరణ శాఖలు మరింత ప్రభావవంతంగా పనిచేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి గారి ఆశయాలమేరకు రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, వన మహోత్సవం, వన్యప్రాణులు, జీవవైవిధ్య పరిరక్షణ, అడవుల్లో అగ్నిప్రమాదాల నివారణ, అడవుల సంరక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం తదితర కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టేలా కార్యాచరణను అమలు చేయాలని మంత్రి సురేఖ గారు శైలజా రామయ్యర్ కు దిశానిర్దేశం చేశారు. అటవీ, పర్యావరణ శాఖల బలోపేతం దిశగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ శాఖలకు సంబంధించిన పలు అంశాల పై మంత్రి కొండా సురేఖ, ముఖ్య కార్యదర్శి శైలజా రామయర్య మధ్య సంక్షిప్తంగా చర్చ జరిగింది.

## నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 06 ములుగు** సోమవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తుది దశకు చేరుకున్న నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా భవనంలోని వివిధ విభాగాలు, కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, అంతర్గత రహదారులు, పార్కింగ్, పచ్చదనం, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

భవన నిర్మాణానికి సంబంధించిన మిగిలిన పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు, అధికారులు, ఉద్యోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.తుది దశ పనులను వేగంగా పూర్తి చేసి నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి, తహసీల్దార్ విజయభాస్కర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లు నింపని చాతగాని కాంగ్రెస్ ప్రభుత్వం

### ఆంధ్రకు నీల్లు. పంపాలనే ఆలోచనలు
### ఈ ప్రభుత్వానికి ఇసుక దోపిడి
### మంత్రి సీతక్క అవగాహన లేని మాటలు

**ఏటూరునాగారం: డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జులై 06**కాళేశ్వరం బ్యారేజ్ ప్రాజెక్టు పరిధిలోని మేడికగడ్డ, సుందిళ్ల, కన్నెపల్లి ఇతర పంప్‌హౌజ్‌లలో నీటిని ఎందుకు నింపడం లేదని, నీరు నింపలేని చాతగాని ప్రభుత్వమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు అన్నారు.

సోమవారం మండల కేంద్రంలోని తన ఇంటి వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాపై ఉన్న కక్ష రైతులపై తీయవద్దని, కన్నెపల్లి వద్ద లక్ష క్యూసెక్కుల నీరు వృథాగా ఈ ప్రభుత్వం విడిచిపెడుతుందని, కాళేశ్వరం ప్రాజెక్టు ఈ రాష్ట్రానికి ఒక వరమని అన్నారు.

మేడిగడ్డ వద్ద పగుళ్ల వచ్చిన పిల్లర్లకు మరమ్మతులు చేసుకోవాలని నేషనల్ సెఫ్టి అథార్టి కమిటీ ఏడాదిన్నర కిందనే చెప్పిందని, కానీ సీఎం రేవంత్‌రెడ్డికి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రి సీతక్కకు మరమ్మతులు చేసేందుకు కంకర దొరకడం లేదా... సిమెంట్ దొరకడం లేదా అని ఎద్దేవా చేశారు. మరమ్మతులు చేయలేని చాతగాని మీ పాలన వల్ల వరంగల్, కరీంనగర్ రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని కేవలం బ్యారేంజ్‌లలో నీరు నింపితే ఇసుకను తోడుకునే అవకాశం ఉండదని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం నీరు నింపకుండా ఇసుకను తోడుకుంటుందని ఆరోపించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని రేవంత్‌రెడ్డి గురువు చంద్రబాబుకు నీరు అక్రమంగా పంపేందు పావులు కదిపి ఇసుకను తోడుకుంటున్నారని విమర్శించారు.

తెలంగాణ రైతులకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు



. కేసీఆర్, కేటీఆర్‌లు భగీరథ ప్రయత్నం చేసి కాళేశ్వరాన్ని కట్టారని, దేవుడు పేరు పెట్టిన కాళేశ్వరాన్ని కూలేశ్వరమని మంత్రి సీతక్క వెగ్యంగ మాట్లాడడం బాదాకరం అన్నారు. కేటీఆర్ పర్యటను అడుగడుగునా అడ్డుకోవాల్సి అవసరం ఏముందని, కన్నెపల్లి వద్ద నీరు లేకుండా వెల వెలబోయిన గోదావరి దృశ్యాలు బయటపడుతాయని పోలీసులతో నిర్బందించారని తెలిపారు. కానీ అన్ని అడ్డంకులను దాటి బ్యారేజీని కేటీఆర్ సందర్శించి అసలు విషయం రైతులకు, ప్రజలకు వివరించారన్నారు. మంత్రులకు కాళేశ్వరం ప్రాజెక్టులపై ఏబీసీడీలు కూడా తెలియదని, కేవలం ప్రెస్‌మీట్లు పెట్టి చెప్పినంత మాత్రాన సాక్షాలు ఎప్పుడు మారవని తెలిపారు.

డి సీల్టేషన్‌ను అడ్డుకునేందుకు పాదయాత్ర సీతమ్మ సాగర్ కింద బ్యాక్ వాటర్‌లో ఇసుక కలిసిపోతుందని తప్పుడు నివేదికలతో చేపట్టిన డి సీల్టేషన్ ను అడ్డుకొని తీరుతామని, రైతులను కూడగట్టుకొని పాదయాత్ర చేపడుతామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు తెలిపారు.

ఆ జిల్లాలోని కలెక్టర్ రెండు లక్షల క్యూబిక్ మీటర్లు అనుమతి ఇస్తే ములుగు జిల్లా అధికారులు నాలుగు కోట్లకు ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. మంత్రి సీతక్క మీద డి సీల్టేషన్ పై ఆరోపణలు వచ్చినప్పుడు ఎందుకు శ్వేత పత్రం విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. మంగపేట మండలం కత్తిగూడెం వద్ద 1500ల ఎకరాలకు నీరుఇచ్చే శివగంగా ప్రాజెక్టు నిర్మించకుండా సీతమ్మ సాగర్‌ను తెరపైకి తెచ్చారని, కేవలం ఇసుకను దోచుకునేందుకే తెర పైకి తెచ్చారన్నారు. ఇసుక లారీలను సాయంత్రం 6 గంటల వరకే నడిపించాలని, కానీ రేయిబవళ్లు ఎందుకు నడుపుతున్నారన్నారు. మా ఉద్యమకారుడు రామకృష్ణ ఇసుక లారీల వద్ద దుర్మరణం చెందారని, ఇలాంటి ఘోరాలు ఇంకా ఎన్ని చూడాలని ప్రశ్నించారు. మంత్రి సీతక్క ఎందుకు సాయంత్రం 6 గంటల తర్వాత ఇసుక రవాణా ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు.

కార్యక్రమంలో తాటీ కృష్ణ, తుమ్మ మల్లారెడ్డి, వలిబాబా, కాకులమర్రి ప్రదీప్‌రావు, కునూరు అశోక్ గౌడ్, కొమరం ధనలక్ష్మీ, బాడిష నాగ రమేష్, సిద్ధంశెట్టి లక్ష్మణరావు, ఎండి కుర్బాన్ అలి, తాడురి రఘు, పప్పు వెంకట్ రెడ్డి, శ్రీనివాసచారి, కాళ్ల రామకృష్ణ, గండేపల్లి నర్సయ్య, మూగల రమేష్, యలవర్తి శ్రీనివాసరావు, జాడి భోజరాజు, కుమ్మరి చంద్రబాబు, వావిలాల ముత్తయ్య, పుల్లారావు, ఎర్రంశెట్టి రామకృష్ణ, మండల సంతోష్, మునగాల మహేష్, మునగల నరేష్, భాడిష నవీన్ పాల్గొన్నారు.

## ముంబాయి లో భారీ వర్షాలు.. ఆరుగురు మృతి

ముంబాయి ముంబైలో భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మంఖుర్డ్, జనతా నగర్ ప్రాంతంలో శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో మూడు అంతస్తుల చాల్లోని ఒక భాగం కూలిపోయింది. ఈ ప్రమాదంలో రెండు మూడు ఇళ్లు దెబ్బతినడంతో, నలుగురు మహిళలతో సహా కనీసం ఆరుగురు మరణించారు, ఒకరు గాయపడ్డారు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు వెంటనే రంగంలోకి దిగి శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీశాయి.

# నూతన వధూవరులను ఆశీర్వదించినసీనియర్ సుప్రీం కోర్టు న్యాయవాది MA. ముఖీమ్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 6(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ మాజీ సర్పంచ్ దేవరదశి ఇందిరా అశోక్ తమ్ముడు కూతురు పెళ్లి అనంతరం వధూవరులను ఆశీర్వదించిన సుప్రీంకోర్టు న్యాయవాదిహైదరాబాద్ నుండి మా ఇంటికి అనగాపట్లూరు గ్రామానికి వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించిన సీనియర్ సుప్రీంకోర్టు న్యాయవాది ఎంఏ ముకీం అన్న వధూవరులకుశుభాకాంక్షలు తెలపడం జరిగింది వారి వెంట సదాశివపేట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఎండి ఇల్లాలు షరీఫ్ సీనియర్ నాయకులు మునిపల్లి రమేష్ అన్న సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు వినోద్ అన్న మరియు వారి సహచర బృందం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమన్న గారికి షరీఫ్ అన్నగారికి రమేష్ అన్న వినోద్ అన్న మరియు వారి సహచర బృందానికి మరియు పట్లూరు మైనార్టీ నాయకులకు పెద్దలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియపరుస్తున్నాను అని మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్ తెలిపారు

# బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ పునఃసమీక్షకు వినతి



**జహీరాబాద్, జూలై 6 ప్రజాఫలం ప్రతినిధి:** హైదరాబాద్--ముంబై ప్రతిపాదిత బుల్లెట్ ట్రైన్ (హైస్పీడ్ రైల్వే) అలైన్‌మెంట్‌లో జహీరాబాద్‌కు ప్రాధాన్యం కల్పిస్తూ, డీపీఆర్‌ను జహీరాబాద్ మీదుగా మార్చేలా చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు కోరారు. ఈ మేరకు కర్ణాటక బీదర్ సౌత్ ఎమ్మెల్యే శైలేంద్ర బెల్దలేను ఆయన కార్యాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ, ప్రతిపాదిత అలైన్‌మెంట్ కారణంగా జహీరాబాద్ ప్రాంతానికి అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. అలైన్‌మెంట్‌ను పునఃసమీక్షించి, డీపీఆర్‌ను జహీరాబాద్ మీదుగా రూపొందించేలా కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. వినతిపై స్పందించిన బీదర్ సౌత్ ఎమ్మెల్యే శైలేంద్ర బెల్దలే, సమస్యను కేంద్ర రైల్వే మంత్రి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తమ వంతు సహకారం అందించి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, బీజేపీ నాయకుడు భాస్కర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు నివాళి



**జహీరాబాద్, జులై 6 ప్రజాబలం ప్రతినిధి:** భారత మాజీ ఉప ప్రధానమంత్రి, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు అన్నారు. జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని పస్తాపూర్ లో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో, సామాజిక న్యాయం సాధనలో, వెనుకబడిన వర్గాల అభ్యున్నతిలో చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా ఆయన అందించిన సేవలు దేశ ప్రగతికి ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. ముఖ్యంగా హరిత విప్లవాన్ని బలోపేతం చేస్తూ రైతాంగ సంక్షేమానికి ఆయన చేసిన కృషి విశేషమని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, దేశమంతా గర్వించదగ్గ మహోన్నత దేశభక్తుడని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆచరిస్తూ సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండి మోహన్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివప్ప, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ఎస్ఐఆర్‌పై బీఎల్‌వోలు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ




**జహీరాబాద్, జూలై 6 ప్రజా బలం ప్రతినిధి:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహణపై జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో బీఎల్‌వోలు, పంచాయతీ కార్యదర్శులకు సోమవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దశరథ్, మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఇంటింటి సర్వే, దరఖాస్తుల స్వీకరణ, ఓటరు వివరాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.



శిక్షణలో బీఎల్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 11 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**జహీరాబాద్, జూలై 6 ప్రజా బలం ప్రతినిధి:** ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా. సిద్ధం ఉజ్వల్‌రెడ్డి అన్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్‌లోని ఆయన నివాసంలో జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు మాజీ టీజీఐడీసీ చైర్మన్ తన్వీర్‌తో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యంతో చికిత్స పొందిన పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరటనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్య సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరించి మరిన్ని వ్యాధులకు ఉచిత వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. అవసరమైన సమయంలో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవడం సీఎం రిలీఫ్ ఫండ్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్‌రెడ్డి, డా. సిద్ధం ఉజ్వల్‌రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ యునూస్, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీధర్‌రెడ్డి, జాఫర్, జావిద్, జహంగీర్, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, రాంచందర్, అశ్విన్ పాటిల్, సునీల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో మొక్క నాటాలి...
## సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వనమహోత్సవం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 6(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సదాశివపేట/వనమహోత్సవాన్ని పురస్కరించుకుని సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో వివిధ రకాల ఔషధ మొక్కలతో పాటు పండ్ల,నీడనిచ్చే మొక్కలను కూడా నాటడం జరిగింది,ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని, ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో మదర్ ట్రీ" ను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు,మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడబడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందుతుందని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సిద్ధులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శకుంతల, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని కళాశాల ఆవరణలో అనేక రకాల మొక్కలను నాటారు. కార్యక్రమం అనంతరం నాటిన మొక్కలను సంరక్షించాలని ప్రతిజ్ఞ చేశారు.

# భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు,డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి



**అమీర్పేట్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) జూలై 6** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప జాతీయవాది డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా నేడు బల్కంపేట కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

"ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహీ చలేగా... నహీ చలేగా..." అనే నినాదం దేశ సమైక్యత, సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీని ప్రతి భారతీయుడికి గుర్తు చేస్తుందని పేర్కొన్నారు.

జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370ను రద్దు చేసి, జమ్మూ కశ్మీర్‌ను భారతదేశంలో అంతర్భాగంగా నిలపాలనే సంకల్పంతో ఉద్యమించిన దూరదృష్టి గల మహనీయుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఆయన ఆశయాలను భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ముందుకు తీసుకెళ్తూ దేశ సమైక్యత, సమగ్రత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని అమీర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు అనంత పవన్ కుమార్ ఆధ్వర్యంలో, ప్రధాన కార్యదర్శులు చందు ముదిరాజ్ రజితా రెడ్డి సమన్వయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాకేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజు గౌడ్, బిక్షపతి గౌడ్, దర్శన్ సింగ్, నరేంద్ర చౌదరి, రాజ్ సింగ్, యశ్వంత్, శ్రీమతి సౌజన్య, కళ్యాణి, పరమేష్, కిట్టు, రాము, నవీన్ గౌడ్, మురళి గౌడ్‌తో పాటు మండల నాయకులు, సీనియర్ నాయకులు బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మణికొండ, నెక్నాంపూర్ తాగునీటి అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరపాలి. బీఆర్ఎస్ డిమాండ్



**రాజేంద్రనగర్ ప్రజా బలం ప్రతినిధి 6 జులై 2026** మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్లలో త్రాగు నీటి పంపిణీలో చోటుచేసుకున్న అక్రమాలు, అసమానతల భాగంగా కోట్ల రూపాయలతో నిర్మించిన ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్లు సకాలంలో వినియోగం లోకి రాకపోవడంపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అల్కాపూర్ టౌన్షిప్ స్పోర్ట్స్ పార్క్ కృష్ణారెడ్డి ఎన్క్లేవ్, ఎల్ఐసీ కాలనీ / సాయి చంద్ర కాలనీలలో నిర్మించిన ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్లను 2025 ఫిబ్రవరి 6న ప్రారంభించి నప్పటికీ ప్రజలకు అందుబాటులో లేని విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ పలుమార్లు లేవనెత్తగా కార్తీక్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన "వాక్ ఫర్ వాటర్" కార్యక్రమం అనంతరం జలమండలి జంక్షన్ కనెక్టివిటీ పనులు ప్రారంభించడం వలన అట్టి ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్లు పూర్తిస్థాయిలో పనిచేయ లేదనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. అప్పటి మణికొండ మున్సిపాలిటీ వేసిన హై డేన్స్ టీ పైప్లైన్లు మరియు జలమండలి వేసిన పైప్లైన్ల మధ్య సాంకేతిక అసమన్వయం వల్లన భవిష్యత్తులో





లీకేజీలు, నీటి వృథా జరిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా, కొన్ని గేటెడ్ కమ్యూనిటీలకు డిస్ట్రిబ్యూషన్ లైన్లు వేయకుండా నేరుగా ట్రంక్ లైన్ల నుంచి బల్క్ కనెక్షన్లు ఇవ్వడం వల్ల కొందరికి నిరంతర నీటి సరఫరా జరుగుతుండగా, అనేక కాలనీలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నాయని ప్రజల్లో ఆరోపణలు ఉన్నాయి. తాగునీటి సమాన పంపిణీ ప్రతి పౌరుని రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద ఉన్న జీవన హక్కులో భాగమని బీఆర్ఎస్ పేర్కొంది. అందువల్ల విజిలెన్స్ ఒ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ఈ క్రింది అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది:

ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్లు ఆలస్యంగా ఎందుకు వినియోగంలోకి వచ్చాయనే అంశం.

జంక్షన్ కనెక్టివిటీ పనుల్లో జరిగిన జాప్యం.

హై డేన్స్ టీ పైప్లైన్లు, జలమండలి పైప్లైన్ వ్యవస్థల సాంకేతిక లోపాలు.

ట్రంక్ లైన్ల నుంచి నేరుగా బల్క్ కనెక్షన్లు ఇచ్చిన అంశం.

నీటి పంపిణీలో అసమానతలకు కారణమైన అధికారులు, కాంట్రాక్టర్లు మరియు ఇతర బాధ్యుల పాత్ర.

అవసరమైతే బదిలీ అయిన లేదా పదవీ విరమణ చేసిన అధికారులను కూడా విచారణ పరిధిలోకి తీసుకుని, అవినీతి లేదా అక్రమ ఆస్తుల అంశాలు వెలుగులోకి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

ప్రజాధనంతో నిర్మించిన మౌలిక వసతులు అందరికీ సమానంగా ఉపయోగపడాలి. మణికొండ, నెక్నాంపూర్ ప్రజలకు న్యాయమైన తాగునీటి సరఫరా అందే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున తన పోరాటాన్ని కొనసాగిస్తుందని పార్టీ సీనియర్ నాయకులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, సంగం శ్రీకాంత్, జై రామ్, షేక్ ఆరిఫ్, సుమనళిని, కందడ ప్రవీణ్ కుమార్, సుమన్, చెరుకూరి బాలాజీ, శ్యామ్, నగేష్, మనీష్, శ్రీకర్ తదితరులు పేర్కొన్నారు.

# ఘనంగా రాగిరి మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూలై 5::** జేఎంఆర్ సేవాసంస్థ అధ్యక్షులు, మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీ రాగిరి మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నాచారం డివిజన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాచారం డివిజన్కు చెందిన బీజేపీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, సీనియర్ సిటిజన్లు, వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ మోహన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు రవి నాయక్, బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి, బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కన్వీనర్ నల్లా రాధాకృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్, బీజేపీ సీనియర్ నాయకులు బెక్కరి రవీందర్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, ఎనుముల మహేష్, జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, రవీందర్ సాగర్, మల్కా ప్రకాష్, అనితా రెడ్డి, నాచారం డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు ఫణీంద్ర అభిషేక్ గౌడ్, పాదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, దయ గౌడ్ తదితరులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శ్రీ రాగిరి మోహన్ రెడ్డి ప్రజాసేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తూ సమాజానికి విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# ధర్మరక్షణ అందరి బాధ్యత: సిద్ధేశ్వరానందగిరి



**జహీరాబాద్, జూలై 6 ప్రజాబలం ప్రతినిధి:** ధర్మకాండ--కర్మకాండలను సమన్వయం చేసి భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు శాశ్వత పునాదులు వేసిన మహోన్నతులు జగద్గురు ఆదిశంకరాచార్యులని తెలుగు రాష్ట్రాల మహామండలేశ్వర్, బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి స్వామి అన్నారు. ధర్మరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.శ్రీ వేదభారతి, దత్తగిరి ఆశ్రమం, భారతీయం, సప్తవర్ణ ట్రస్టుల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక చైతన్యాన్ని విస్తరించే లక్ష్యంతో నిర్వహిస్తున్న "ఆదిశంకరాచార్య వైభవం" రథయాత్ర ఆదివారం రాత్రి ఝరాసంగం మండలం బర్దిపూర్లోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి చేరుకుంది. సోమవారం గ్రామస్తులు, భక్తులు రథయాత్రకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆదిశంకరాచార్యుల విగ్రహాన్ని అలంకరించిన పల్లకిని గ్రామంలో ఊరేగింపుగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే రథయాత్ర లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో ఆనందగిరి మాత, నందినిగిరి మాత, ఆధ్యాత్మికవేత్త రాచయ్య స్వామి, గూటూరు రమేష్ పాటిల్, గొల్ల నరసింహులు, బోయిని ఎల్లన్న, కోట వెంకటేశం, గణేష్ స్వామి, శ్రీపాద్ వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో మొత్తం 66 ఫిర్యాదుల స్వీకరణ..

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి::జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 6(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/ప్రజావాణి కార్యక్రమంలో అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు సత్వరంగా, పారదర్శకంగా పరిష్కరించడానికి చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు,సోమవారం జిల్లా కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత,పాండు లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు,వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి వివరాలను తెలుసుకుని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు వినతులను అందజేసి తగిన సూచనలు జారీ చేశారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో



అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు,జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 66 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో జిల్లా కలెక్టరేట్లో 35,సంగారెడ్డి డివిజన్లో 13, ఆందోల్ డివిజన్లో 0, నారాయణఖేడ్ డివిజన్లో 6, జహీరాబాద్ డివిజన్లో 12 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు,ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మా టీవీ గుడి చానెల్ క్యాసెట్ విడుదల




**రాజేంద్రనగర్ ప్రజా బలం ప్రతినిధి 6 జులై 2026**భక్తి, సంస్కృతి, సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రతి ఇంటికి, ప్రతి హృదయానికి చేరవేసే ప్రయత్నంలో భాగంగా మా టీవీ గుడి చానెల్ వారి దివ్య భక్తి గీతం క్యాసెట్ ను మాజీ మంత్రి తనీరు హరీష్ రావు కరకమలమ్ములచే విడుదల చేశారు. అతని సందేశంలో గుడి గీతం అనేది మనిషికి ప్రశాంతను ఇచ్చే శక్తి అని, సంస్కృతి అనేది మన సమాజానికి మూలస్తంభం. ఈ రెండింటినీ భావితరాలకు చేరవేయాలంటే ఇలాంటి ఆధ్యాత్మిక వేదికలు ఎంతో అవసరం. చక్కని సేవ అందిస్తోన్న మా టీవీ వారు అభినందనీయులని, ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో రూపొందించి, యువతలో భారతీయ సంస్కృతిపై అవగాహన పెంచాలని, భక్తి మార్గంలో మరింత మందిని నడిపించాలని మనస్ఫూర్తిగా కోరు కోవడంతో పాటు ఛానెల్ మరెన్నో విజయాలను అందుకోవాలని ఆకాంక్షిస్తూ, హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మా టీవీ గుడి చానెల్ యాజమాన్యం చోట మనోజ్ కుమార్, సితారాం దూళిపాల, ఏర్పుల శ్రీకాంత్, రామాంజనేయులు, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి.

## :: అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 06** కలెక్టరేట్ ట్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 96 దరఖాస్తులు అందగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 38, పెన్షన్లకు 11, భూ సమస్యలకు సంబంధించి 21, ఇతర శాఖలకు సంబంధించినవి 26 దరఖాస్తులు ఉన్నాయి.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తుకు అధికారులు ప్రాధాన్యతనిస్తూ, నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్ఓ రవికుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరుమృతి

శంషాబాద్ హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై మరో రోడ్డు ప్రమాదం జరిగింది. శంషాబాద్ సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డుపై ఆగి ఉన్న లారీని కారు వెనుక నుండి ఢీకొట్టింది. ప్రమాదంలో కారులోని ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా, మహిళ, చిన్నారి, మరో ముగ్గురు తీవ్ర గాయాలతో బయటపడ్డారు.

# టైప్ రైటింగ్ రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు...



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 6(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/శ్రీ ధరణి టైప్ రైటింగ్ ఇనిస్ట్యూట్లో విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు జనవరి 2026న తెలంగాణ స్టేట్ టెక్నికల్ బోర్డ్ వారు నిర్వహించిన టైపు రైటింగ్ ఎగ్జామ్స్ నందు మా ఇనిస్ట్యూట్ చెందిన విద్యార్థిని కుమారి పత్తి లక్ష్మి ప్రణతి టైపు రైటింగ్ తెలుగు లోయర్ గ్రేడ్ లో మార్కులు 179/200 సాధించి స్టేట్ తృతీయ స్థానం సాధించిందని ప్రిన్సిపాల్ బి. కృష్ణమూర్తి తెలిపారు

# గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి

## ఎమ్మెల్యే దంపతులు మట్టా రాగమయి, దయానంద్



**సత్తుపల్లి ప్రతినిధి జూలై 6 ప్రజాబలం:** సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ చర్యలు వేగవంతం చేశారు. సోమవారం సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని బుగ్గపాడు, రుద్రాక్షపల్లి గ్రామాల నూతన కాంగ్రెస్ కమిటీలను ప్రకటించారు.



అనంతరం కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతన కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత పార్టీ శ్రేణులదేనని పేర్కొన్నారు. బుగ్గపాడు గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.


రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ బుగ్గపాడు ఫుడ్ పార్క్ ద్వారా స్థానిక యువతకు టెక్నికల్, నాన్–టెక్నికల్ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలే పార్టీకి బలమని, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో బుగ్గపాడు, రుద్రాక్షపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా పనిచేస్తామని అన్నారు.

అనంతరం బుగ్గపాడు, రుద్రాక్షపల్లి గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామాల అభివృద్ధి, స్థానిక సమస్యలపై చర్చించారు. సమావేశానికి గ్రామస్తులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు. మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను అభినందించారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రిహానా బేగం, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, బుగ్గపాడు కాంగ్రెస్ అధ్యక్షుడు పర్స రాఘవరావు, రుద్రాక్షపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నమనేని దామోదర్‌రావు, జిల్లా కార్యదర్శి హలవత్ అర్జున్, సర్పంచ్ పాయం నాగేంద్రబాబు, ఉపసర్పంచ్ భూపతిరెడ్డి, బత్తుల భరత్‌కుమార్, నిర్మల, కొరసా వసంతరావు, సారా రవి తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ ఫారెస్ట్ కార్పొరేషన్‌లో ఏమి జరుగుతోంది?


## రాత్రి వేళల్లో మరుజాతి కలప, జామాయిల్ తరలింపు.


Revalid upto
Bhadrachalam
Eucalyptus
Lorry Load/Tractor Load
P. SRINIVASA RAO
Assistant Plantation Manager

**ఖమ్మం/సత్తుపల్లి ప్రతినిధిజూలై06 ప్రజాబలం:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని తెలంగాణ ఫారెస్ట్ కార్పొరేషన్ పరిధిలో కలప రవాణాపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కాలపరిమితి తో సంబంధం లేకుండా ట్రాన్సిట్ పర్మిట్లతోనే మారుజాతి కలప, జామాయిల్ కలపను రాత్రి వేళల్లో తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సాధారణంగా సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం మధ్య జారీ చేయాల్సిన పర్మిట్లు రాత్రి 10 గంటల సమయంలో జారీ చేసి కలపను దర్జాగా తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై వివరణ కోరితే, "మేము ఇలాగే తరలిస్తాం" అంటూ అధికారులు కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరిస్తు తాము చేసిన





తప్పును సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారు. నిర్ణీత సమయంలో నరికిన చెట్ల కలపను తరలించాలని తమకు టార్గెట్లు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.అసలు తరలిపోతున్న కలప అంతా నిబంధనల ప్రకారమే తరలిస్తున్నార ? లేక అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై కార్పొరేషన్ ఆదాయానికి గండి కొడుతున్నారా? కాలపరిమితి ముగిసిన పర్మిట్లతో కలప రవాణా జరుగుతున్నట్లయితే, అందుకు బాధ్యులెవరు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఈ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని తెలంగాణ ఫారెస్ట్ కార్పొరేషన్‌లో జరుగుతున్న కలప రవాణా వ్యవహారంపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, పర్మిట్ల జారీ, కలప నిల్వలు, రవాణా వివరాలను సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రయాణాలకు పోటెత్తిన మహిళలోకం నిబంధనలకు విరుద్ధంగా బస్సులో ప్రయాణికులు పట్టించుకోని ఆర్టీసీ



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 06 ములుగు** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం మంచి ఆలోచనతో ఏర్పాటు చేయడంతో అదే ఆసరా చేసుకొని ఉద్యోగస్తులు మహిళా లోకం ఉచిత బస్సు కావడంతో బస్సు ప్రయాణాల కోసం ఊరుట పడుతున్నారు ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేయడంతో పురుషులకు బస్సులో సీట్లు దొరకకపోవడంతో నిలబడి ప్రయాణాలు చేయవలసిన పరిస్థితి కనబడుతుంది బస్సులు ములుగు జిల్లాకు తక్కువ కల్పించడంతో హన్మకొండ నుంచి ఎటురూ నాగారం నుండి హనుమకొండ కు వెళ్లే బస్సులు సరైన సమయానికి లేకపోవడం తక్కువ బస్సులు ఉండడంతో ఈటూర్ నాగారం బస్టాండ్ లో బస్సుల కోసం పోటీ పడుతున్నారు దీనితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి కనబడుతుంది ముఖ్యంగా బస్సులో 56 మందికి కన్న ఎక్కువ వీలులేని బస్సు సీట్లలో ప్రస్తుతం ఉచిత బస్సు కావడంతో వందమందికి పైగా ప్రయాణం చేయవలసిన పరిస్థితి కనబడుతుంది ఏ క్షణాన ఏమైనా జరిగిన ప్రయాణికులు ప్రాణాలు కూల్పోయే పరిస్థితి కనపడే పరిస్థితి కనబడుతుంది నిబంధనలకు విరుద్ధంగా బస్సులో అధిక మొత్తంలో ప్రయాణికులను ఎక్కించుకోవడం తద్వారా డ్రైవర్ కండక్టర్ ఆర్టిసి సంస్థ పట్టించుకోకపోవడంతో ఇష్టానుసారంగా ప్రయాణికులు బస్సులో కిక్కిరిసుకొని ప్రయాణం చేస్తున్నారు ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని బస్సులో ఎంత మంది ప్రయాణించాలో అంతకన్నా ఎక్కువ నిబంధనలకు విరుద్ధంగా బస్సులో ప్రయాణికులను ఎక్కించుకోకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# మర్యాదపూర్వకంగా స్థానిక ఎస్సైని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపల్లి వెంకటేశ్వర్లు




**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి 06 జూలై 2026**నూతనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల అధ్యక్షులు చెట్టిపల్లి వెంకటేశ్వర్లు స్థానిక ఎస్సై టివిఆర్ సూరి మంగపేట గారిని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖతో,సమన్వయంతో పనిచేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లెపల్లి శివప్రసాద్,జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య,జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య,మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు హుస్సేన్,మండల నాయకులు శానం సత్యనారాయణ,మండల నాయకులు బసారికరి నాగార్జున్,గూడూరు రంజిత్,పూనెం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌హెచ్‌ఈలో ఐదు రోజుల అధ్యాపకుల ప్రవేశ మరియు అవగాహన కార్యక్రమం (FIOP) ప్రారంభం




హైదరాబాద్, జూలై 6, 2026: (ప్రజాబలం ప్రతినిధి)ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ (IFHE) లోని రిసోర్సెస్ ప్లానింగ్ అండ్ టాలెంట్ మేనేజ్‌మెంట్ (RPTM) కార్యాలయం ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన అధ్యాపకుల కోసం ఐదు రోజుల ఫ్యాకల్టీ ఇండక్షన్ అండ్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ (FIOP) సోమవారం ప్రారంభమైంది. విశ్వవిద్యాలయ విద్యా విధానం, సంస్థాగత విధానాలు, బోధన--అభ్యాస పద్ధతులు, పరిశోధనా సంస్కృతి మరియు పరిపాలనా వ్యవస్థలపై అధ్యాపకులకు సమగ్ర అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ (డా.) టి. కోటి రెడ్డి, వైస్–చాన్సలర్, ఐఎఫ్‌హెచ్‌ఈ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ (డా.) జిగీష్ నసీనా, చీఫ్, ౹ాఐవీ మరియు గ్రూప్ కెప్టెన్ ఎన్. శివ ప్రసాద్, డిప్యూటీ చీఫ్, RPTMతో పాటు పలువురు సీనియర్ అధ్యాపకులు, పాల్గొనేవారు హాజరయ్యారు.ఈ సందర్భంగా వైస్–చాన్సలర్ ప్రొఫెసర్ (డా.) టి. కోటి రెడ్డి మాట్లాడుతూ, నాణ్యమైన ఉన్నత విద్యకు అధ్యాపకులే మూలస్తంభమని పేర్కొన్నారు. నూతన అధ్యాపకులు విద్యా ప్రమాణాలను ఉన్నత స్థాయిలో కొనసాగించడంతో పాటు బోధనలో నూతన పద్ధతులను అవలంబించాలని, పరిశోధనలో చురుకుగా పాల్గొనాలని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నిరంతర అభ్యాసం, నైతిక విలువలు మరియు విద్యార్థి కేంద్రిత దృక్పథం ప్రపంచ స్థాయి విద్యాసంస్థ నిర్మాణానికి కీలకమని తెలిపారు.ప్రొఫెసర్ (డా.) జిగీష్ నసీనా, చీఫ్, RPTM పాల్గొనేవారికి స్వాగతం పలుకుతూ, ఈ కార్యక్రమం అధ్యాపకులకు ఐఎఫ్‌హెచ్‌ఈలో తమ విద్యా ప్రస్థానాన్ని విజయవంతంగా ప్రారంభించేందుకు దోహదపడుతుందని చెప్పారు. సంస్థాగత సంస్కృతి, విద్యా ప్రక్రియలు, అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ (OBE), పరిశోధన అవకాశాలు, డిజిటల్ లెర్నింగ్ సాధనాలు మరియు వృత్తి నైపుణ్యాభివృద్ధిపై సమగ్ర అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రతి సెషన్‌ను సద్వినియోగం చేసుకొని నిపుణులతో చురుకుగా మమేకం కావాలని సూచించారు.గ్రూప్ కెప్టెన్ ఎన్. శివ ప్రసాద్, డిప్యూటీ చీఫ్, RPTM మాట్లాడుతూ, విద్యా జీవితంలో క్రమశిక్షణ, వృత్తి నిబద్ధత, జట్టుగా పనిచేయడం మరియు సంస్థాగత విలువల ప్రాముఖ్యతను వివరించారు. అధ్యాపకులు నిరంతరం తమ జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకుంటూ, బోధన, పరిశోధన మరియు సంస్థ సేవల్లో నిజాయితీ, అంకితభావం, అత్యుత్తమతను కొనసాగించాలని కోరారు.

కార్యక్రమం తొలి రోజు విశ్వవిద్యాలయ పరిచయం, మానవ వనరుల విధానాలు, అధ్యాపక సంక్షేమం, సంస్థాగత పోర్టల్స్, బోధన--అభ్యాస పద్ధతులు, పరీక్షలు, మూల్యాంకనం తదితర అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు.ఈ ఐదు రోజుల కార్యక్రమంలో ఐఎఫ్‌హెచ్‌ఈ, ఐబీఎస్ హైదరాబాద్, , , మరియు ఇతర ప్రముఖ విద్యాసంస్థలకు చెందిన నిపుణులు కృత్రిమ మేధస్సు, గుర్తింపు (అక్రిడిటేషన్), అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్, మేధోసంపత్తి హక్కులు, పారిశ్రామికవేత్తల అభివృద్ధి, పరిశోధన నిధులు, భారతీయ జ్ఞాన వ్యవస్థలు, పని--వ్యక్తిగత జీవన సమతుల్యత, నైపుణ్య ఆధారిత అభ్యాసం, పరిశోధన ప్రచురణలు వంటి అంశాలపై ఉపన్యాసాలు అందించనున్నారు.ఈ ఐదు రోజుల ఫ్యాకల్టీ ఇండక్షన్ అండ్ ఓరియంటేషన్ కార్యక్రమం ద్వారా నూతన అధ్యాపకులకు బోధన, పరిశోధన, ఆవిష్కరణలు మరియు విద్యా పరిపాలనలో రాణించేందుకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం ద్వారా విశ్వవిద్యాలయ విద్యా శ్రేష్ఠత లక్ష్య సాధనకు తోడ్పాటు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఉంది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com